మా అక్షరాలు - నిజాల నిప్పు కణికలు

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి : 5 పేజీలు - 8
సంచిక : 197 వెల - రూ 5:00

Email: prajamantalu@gmail.com www.prajamantalu.com ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnag Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yad

శనివారం 21 సెప్టెంబర్ 2024

## స్వరాష్ట్ర సాధనలో కొండా లక్ష్మణ్ బాపూజీదీ కీలక భూమిక

హైదరాబాద్, (ప్రజా మంటలు): తొలి,మలిదశ తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో కీలక భూమిక పోషించిన కొండా లక్ష్మణ్ బాపూజీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్మరిం చుకున్నారు. 1969లో తన మంత్రి పదవిని సైతం వదులుకున్న త్యాగధనుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియా డారు. కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన సేవలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తు చేసుకున్నారు. నైజాం వ్యతిరేక పోరులో ఓ వైపు పాల్గొంటూనే, మరో వైపు బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా వందేమాతరం, క్విట్ ఇండియా ఉద్యమాల్లోనూ బాపూజీ భాగస్వామి అయ్యారని ముఖ్యమంత్రి తెలిపారు. ఎమ్మెల్యేగా, డిప్యూటీ స్పీకర్ గా, మంత్రిగా వివిధ హోదాలలో ప్రజలకు సేవ చేయటంతో పాటు నిరంతరం బడుగు, బలహీనవర్గాల సంక్షేమానికి బాపూజీ తపించారని ముఖ్యమంత్రి తెలిపారు.



# సింగరేణి కార్మికులకు దసరా బోనస్‌గా..

# రూ.796 కోట్లు

## ఒక్కొక్కరికి రూ.లక్షా 90వేల అందనున్న మొత్తం

- తొలిసారిగా ఒప్పంద కార్మికులకూ రూ.5 వేలు
- వివరాలు వెల్లడించిన డిప్యూటి సీఎం భట్టి

2లో..

## 'హైడ్రా'కు ఇక విస్తృతాధికారాలు

### 169 మంది అధికారులు, 964 మంది సిబ్బంది



- పూర్తి స్వేచ్ఛ ఉండేలా నిబంధనలు సడలింపు
- అవసరమైన సిబ్బంది కోసం ఇతర విభాగాల నుంచి డిప్యుటేషన్
- ఆర్ఆర్ఆర్ దక్షిణభాగం అలైన్‌మెంట్ ఖరారుకు కమిటీ

2లో..

- ఆర్అండ్‌బీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆధ్వర్యంలో 12 మందితో ఎంపిక
- పోలీసు ఆరోగ్య భద్రత స్కీమ్ ఎస్‌పీఎల్‌కు కూడా వర్తింపు
- మనోహరాబాద్‌లో 72 ఎకరాల్లో లాజిస్టిక్ పార్క్ ఏర్పాటు
- వైద్య కళాశాలల్లో 3వేలకు పైగా పోస్టులకు త్వరలోనే నోటిఫికేషన్
- తెలంగాణ కేబినెట్ పలు కీలక నిర్ణయాలు
- వివరాలు వెల్లడించిన మంత్రులు పొంగులేటి,కోమటిరెడ్డి,ఉత్తమ్

### పొలిట్రిక్స్

సిన్నప్పుడు సూసినం
సిట్, స్టాండ్ బడిలో,
ఇప్పుడదే సూస్తున్నం
సభ్యుల శాసన సభలో!

అప్పుడేమో నేర్సినం
క్రమశిక్షణ ఎట్లనో,
ఇప్పుడేమో కంటున్నం
తగువులాడుటెట్లనో!

- న్యాలకంటి నారాయణ
9346200066

## కౌలు రైతుల బాధ పట్టని ప్రభుత్వం

- వారికి ఇచ్చిన హామీలపై మాట తప్పారు
- బీఆర్ఎస్ నేత కెటిఆర్ విమర్శలు



హైదరాబాద్, (ప్రజా మంటలు): రైతులకు, కౌలురైతులకు ఇద్దరికీ రైతుభరోసా ఇస్తామంటూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ఒట్టిదేనని తేలిపోయిందని బిఆర్ఎస్ ఆరోపిస్తోంది. ఇద్దరికీ ఇవ్వడం కుదరదని, ఎవరో ఒకరికి మాత్రమే రైతుభరోసా ఇస్తామని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కుండబద్దలు కొట్టిన విషయంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ సర్కార్‌పై కేటీఆర్ నిప్పులు చెరిగారు. ఓడ దాటేదాక ఓడ మల్లన్న, ఓడ దాటకా బోడి మల్లన్న అన్నటుంది కాంగ్రెస్ పాలనా అని తీవ్రంగా విమర్శించారు. అరచేతిలో బెల్లం పెట్టి మోచేతిని నాకిస్తున్నారు ఇప్పుడు. రైతు భరోసా, రుణమాఫీ పై ఎన్నికల వేల బీరాలు పలికి ముఖ్యమంత్రి ఇప్పుడు నేల చూపులు చూస్తున్నాడని ధ్వజమెత్తారు కేటీఆర్. ఈ-తాజాగా రైతు భరోసాపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఢిల్లీ వేదికగా చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రైతన్నలను

మిగతా 2లో..




## కాంగ్రెస్ పార్టీకి దేశభక్తి లేదట

### - మోదీ ఆరోపణ

ముంబయి (ప్రజా మంటలు): కాంగ్రెస్ అంటేనే అబద్ధం, మోసం, నిజాయతీ లేకపోవడం అని ప్రధాని నరేంద్రమోదీ ఘాటుగా విమర్శించారు.తెలంగాణలో రుణమాఫీ చేస్తామని ఆ పార్టీ హామీ ఇచ్చి రైతుల నుంచి తప్పించుకొని తిరుగుతోందని మండిపడ్డారు. మహారాష్ట్రలోని వార్ధాలో జరిగిన కార్యక్రమంలో ప్రధాని నరేంద్రమోదీ మాట్లాడుతూ కాంగ్రెస్ నేతలపై తీవ్ర విమర్శలు చేశారు.

మిగతా 2లో..


### ప్రజా నాడి




## తిరుపతి లడ్డూపై ముదురుతున్న వివాదం

- కల్తీ నెయ్యి వ్యవహారంలో దోషులను వదిలేది లేదు
- ఆగ్రహం వ్యక్తం చేసిన సిఎం చంద్రబాబు
- నెయ్యిలో కల్తీ ఉన్నట్లు గుర్తించాం
- టిటిడి ఈవో శ్యామలరావు వివరణ
- ఏళ్లుగా వస్తున్న సంప్రదాయాన్నే కొనసాగించాం
- కల్తీ నెయ్యి అంటూ బాబు కట్టుకథలు
- మాజీ సిఎం జగన్ ఆగ్రహం
- ఇది క్షమించరాని నేరం..సిబిఐ విచారణ జరగాలి
- కేంద్రహోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్





తిరుమల (ప్రజా మంటలు): తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరోమారు ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమార్కులపై కఠిన చర్యలు తప్పవంటూ గట్టి వార్నింగ్ ఇచ్చారు. తాజాగా మద్దిరాలపాడులో రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు.. గత వైసీపీ ప్రభుత్వ నిర్వాకాలపై కన్నెర్ర జేశారు. ఎంతటి దారుణాలకు పాల్పడ్డారో ప్రజలకు వివరిస్తూనే.. తప్పు చేసిన వారిని వదిలిపెట్టబోనని స్పష్టం చేశారు. నేను చాలా మంది ముఖ్యమంత్రులను చూశాను. కానీ, జగన్ లాంటి సీఎంను ఎప్పుడూ చూడలేదు. 2019-2024 మధ్య పని చేసిన ముఖ్యమంత్రి లాంటి వ్యక్తిని తాను ఇంతవరకు చూడ లేదు.. చూడబోను. శ్రీవారి లడ్డూ ప్రసాదాన్ని కూడా జగన్ కల్తీ చేశాడు. కల్తీ నెయ్యితో దేవుడికి నైవేద్యం పెట్టారు. శ్రీవారి ప్రసాదంలో ఇష్టానుసారం పదార్థాలు వాడారు. శ్రీవారి భక్తుల మనోభావాలను దెబ్బతీశారు. గత వైసీపీ ప్రభుత్వం హయాంలో.. తిరుమలలో దర్శనాలు, భోజనాలు సరిగా లేవు. క్షమించరాని నేరం చేశారు. వదిలిపెట్టేది లేదు. తిరుమలలో సంపూర్ణ ప్రక్షాళన మొదలుపెట్టాం అని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. ఏమీ తెలియని ఎ1, ఎ2 నా పాలన గురించి మాట్లాడుతున్నారు. పాలన గురించి వీళ్లని అడిగి నేను తెలుసు కోవాలా? తప్పు చేయలేదు.. టెండర్ పిలిచానని జగన్ చెబుతు న్నాడు. రూ.320 కేజీలో నెయ్యి వస్తుందంటే ప్రభుత్వం ఆలోచించ వద్దా అని సీఎం చంద్రబాబు ప్రశ్నించారు.

మిగతా 3లో..

మొదటి పేజీ తరువాయి

# సింగరేణి కార్మికులకు దసరా బోనస్‌గా..రూ.796 కోట్లు

హైదరాబాద్, (ప్రజా మంటలు): సింగరేణి కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. దసరా పండుగకు ముందుగానే సింగరేణి కార్మికులకు బోనస్ ప్రకటిస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. అలాగే లాభాల్లో వాటా కూడా ఇవ్వనున్నట్లు ప్రకటించారు. తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ సింగరేణిది కీలక పాత్ర అని.. లాభాల్లో వాటాను దసరా ముందు కార్మికులకు అందిస్తున్నామన్నారు. కార్మికులకు ఒక్కొక్కరికి రూ.1.90 లక్షల చొప్పున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బోనస్ ప్రకటించారు. దసరా ముందు లాభాల్లో వాటా పంచి కార్మికుల కుటుంబాల్లో ఆనందం చూడాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు. ఇందుకోసం రూ.796 కోట్లు కేటాయించామన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రతిపాదన మేరకు సింగరేణి కార్మికులకు బోనస్ ప్రకటిస్తున్నామన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాన్ని పతాక స్థాయికి తీసుకెళ్లడంలో సింగరేణి కార్మికులు కీలక పాత్ర పోషించారు. సింగరేణి కార్మికులకు బోనస్ ఇవ్వాలనే ప్రతిపాదన వచ్చింది. దాంతో సింగరేణి కార్మికులకు దసరా బోనస్ ప్రకటిస్తున్నాం. దసరా కంటే ముందుగానే సింగరేణిలో లాభాల వాటా పంచడం ద్వారా కార్మికుల కుటుంబాల్లో ఆనందాన్ని చూడాలనుకున్నాం అని అన్నారు. 2023-24 ఏడాదిలో సింగరేణికి రూ.4,701 కోట్లు లాభం వచ్చిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఇందులో సింగరేణి కార్మికులకు రూ.796 కోట్లు బోనస్‌గా ప్రకటిస్తున్నట్టు చెప్పారు. సగటున ఒక్కో కార్మికుడికి రూ.1.90లక్షలు బోనస్ వస్తుందన్నారు. సింగరేణి కార్మికులకు సంతోషంగా బోనస్ ప్రకటిస్తున్నట్టు భట్టి విక్రమార్క తెలిపారు. ఒప్పంద ఉద్యోగులకు కూడా ఒక్కొక్కరికి రూ.5వేల చొప్పున ఇవ్వాలని నిర్ణయించినట్టు చెప్పారు. సింగరేణి లాభాల్లో 33 శాతం బోనస్‌గా ప్రకటించడం పట్ల కార్మికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతేడాది కంటే రూ.20వేలు అదనంగా బోనస్ ప్రకటించామని, సింగరేణి చరిత్రలో తొలిసారిగా ఒప్పంద ఉద్యోగులకూ బోనస్ ఇస్తున్నామని ప్రభుత్వం తెలిపింది. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సింగరేణి కార్మికులకు లాభాల్లో వాటాను దసరా బోనస్ గా ప్రకటించారు. అనంతరం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. రూ.4,701 కోట్ల రూపాయల్లో రూ.796 కోట్లను సింగరేణి కార్మికులకు పంచుతున్నాం. ఒక్కొక్క సింగరేణి కార్మికుడికి 1 లక్షా 90వేలు బోనస్ ఇస్తున్నాం. కాంట్రాక్టు కార్మికులకు ఒక్కొక్కరికి రూ.6 వేలు ఇస్తాం. కాంట్రాక్టు కార్మికులకు బోనస్ ఇవ్వడం ఇదే మొదటి సారి. గత ఏడాది కంటే 20 వేలు అధికంగా బోనస్ ఇచ్చాం. సింగరేణి లాభాల్లో 33 శాతం వాటాను కార్మికులకు బోనస్ గా అందిస్తున్నాం. తెలంగాణ రాష్ట్ర సాధనలో సింగరేణి కార్మికులు సైతం తమ వంతు పాత్ర పోషించారని వ్యాఖ్యానించారు. సింగరేణి కార్మికులు ప్రభుత్వానికి తలమానికమని, సింగరేణి ఉత్పత్తిని పెంచుతూ ఇతర రాష్ట్రాలకు కూడా బొగ్గు ఎగుమతి చేస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. సింగరేణిని విస్తరిస్తూ కొంత పెట్టుబడి పెట్టే నిర్ణయాన్ని కూడా తీసుకున్నామన్నారు. సింగరేణిలో 25 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులు ఉన్నారని.. తొలిసారిగా కాంట్రాక్ట్ కార్మికులకు కూడా బోనస్ ఇస్తున్నామన్నారు. కాంట్రాక్టు కార్మికులకు రూ.5వేలు బోనస్ అందిస్తామన్నారు. లాభాలు కార్మికులకు పంచుతున్నామన్నారు. ఇదిలావుంటే రద బాధితులను ఆదుకునేందుకు సింగరేణి ఉద్యోగులు పెద్ద మనసుతో ముందుకొచ్చారు. సింగరేణి కార్మికులు తమ ఒకరోజు వేతనం రూ.10.25 కోట్లను తెలంగాణ సీఎ సహాయనిధికి విరాళంగా ఇచ్చారు. హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డికి చెక్కును డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సింగరేణి కాలరీస్ వర్కర్క్ యూనియన్ అధ్యక్షుడు కూనంనేని సాంబశివరావు, సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షుడు సీతారామయ్య, ఐఎన్‌టీయూసీ జనరల్ సెక్రటరీ జనక్ ప్రసాద్, సింగరేణి సీఎండీ బలరాం, రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్‌లు సెప్టెంబర్ 19న కలిసి అందజేశారు. దాంతోపాటు కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సైతం రూ.2.50 లక్షలను వరద బాధితుల కోసం విరాళం అందించారని తెలిసిందే.

**విస్తరణే లక్ష్యంగా...**

సింగరేణి సంస్థ ఆర్జించిన లాభాలను భవిష్యత్ అవసరాలకు తగినట్లు పెట్టుబడులు పెట్టాలని నిర్ణయించామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. దాని ప్రకారం.. సోలార్ విద్యుదుత్పత్తి కేంద్రాన్ని 1000 మెగావాట్లకు విస్తరించడం, రామగుండంలో 500 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ ప్లాంట్ నిర్మాణం, జైపూర్‌లోని ప్రస్తుత థర్మల్ విద్యుదుత్పత్తి కేంద్రంలో మరో 1ి800 మెగావాట్ల సామర్థ్యం కల మరో థర్మల్ విద్యుదుత్పత్తి కేంద్రం, రామగుండంలో టీఎస్ జెన్ కో ఆధ్వర్యంలో మరో 1ి800 మెగావాట్ల థర్మల్ విద్యుదుత్పత్తి కేంద్రం, ఒడిశాలోని నైనీ బ్లాక్‌పైన (పిట్‌హెడ్) 2,400 మెగావాట్ల సామర్థ్యం కలిగిన సూపర్ క్రిటికల్ థర్మల్ విద్యుదుత్పత్తి కేంద్రం ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు ఉప ముఖ్యమంత్రి తెలిపారు. సంస్థ పరిధిలోని వీకే ఓపెన్ కాస్ట్, గోలేటీ, నైనీ ఓసీలను ప్రారంభిస్తామని, సింగరేణి కార్మికులు, ఉద్యోగుల పిల్లల కోసం నూతన రెసిడెన్షియల్ పాఠశాలలు, ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, ఏరియా ఆసుపత్రుల ఆధునికీకరణతో పాటు హైదరాబాద్‌లో మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని ఉప ముఖ్యమంత్రి



వెల్లడించారు. విలేకరుల సమావేశంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర్ రాజనరసింహ, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, జహీరాబాద్ ఎంపీ సురేశ్ షెట్కార్, సింగరేణి ప్రాంత ఎమ్మెల్యేలు గడ్డం వినోద్, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, ప్రేమ్‌సాగర్‌రావు, సింగరేణి ఎండీ బలరాం, కార్మిక సంఘా ల నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య, జనక్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కౌలు రైతుల బాధ పట్టని ప్రభుత్వం



అయోమయానికి గురిచేస్తున్నాయి. కౌలు రైతులకు రైతు భరోసా ఇవ్వలేమని కుండా బద్దలు కొట్టాడు. కౌలు రైతులను నమ్మించి తడి గుడ్డతో గొంతు కోసింది కాంగ్రెస్ ప్రభుత్వం. మొన్న రుణమాఫీ పేరిట మోసం చేశారు. నిన్న వానాకాలం పెట్టుబడి సాయం ఎగ్గొట్టారు. నేడు కౌలు రైతుకు భరోసా ఇవ్వలేమని చేతులెత్తేస్తారా..? అంటూ కాంగ్రెస్ సర్కార్‌ను కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో చెప్పిందేంటి..? చేస్తున్నదేంటి..? 420 హామీల్లో ఒక్కో వాగ్దానాన్ని సీఎం పాతరేస్తున్నారు..? చేతకానప్పుడు హామీలు ఇవ్వడమెందుకు..? అధికారంలోకి రాగానే మాటతప్పడమెందుకు..? ఇది ముమ్మాటికీ మోసం.. నయవంచన.. తెలంగాణ రైతులు దేన్నైనా క్షమిస్తారు కానీ?నమ్మించి ద్రోహం చేస్తే ఎట్టిపరిస్థితుల్లో క్షమించరు. గద్దెనెక్కాక గొంతు కోసిన వారిని అస్సలు వదిలిపెట్టరు. ఈ వెన్నుపోటుకు ముఖ్యమంత్రి మూల్యం చెల్లించుకోక తప్పదు అని కేటీఆర్ హెచ్చరించారు.సొంత మనుషులకు అమృత్ టెండర్లుఅమృత్ టెండర్ల అంశంలో అవినీతి జరిగిందంటూ ఆరోపిస్తూ కేంద్రానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లేఖ రాశారు. ఈ మేరకు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రులు మనోహల్‌లాల్ కట్టర్,. టోచన్ సాహూలకు కేటీఆర్ లేఖ రాశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సొంత బావమరిది సృజన్‌రెడ్డికి, తమ్ముడి కంపెనీలకు అర్హతలు లేకున్నా కాంట్రాక్టులు కట్టబెట్టారని కేటీఆర్ లేఖలో ప్రస్తావించారు. వందల కోట్ల రూపాయల కాంట్రాక్టులను అప్పనంగా దక్కించుకున్న సీఎం కుటుంబీకుల వ్యవహారంపైన నిజాలు నిగ్గు తేల్చాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. గత తొమ్మిది నెలల్లో రాష్ట్రంలో జరిగిన టెండర్ల తాలూకా సమాచారాన్ని రాష్ట్ర ప్రభుత్వం తొక్కిపెడుతుందని ఆరోపించారు. అమృత్ పథకంలో జరిగిన ప్రతీ టెండర్, పనులు దక్కించుకున్న కంపెనీల వివరాలను బహిర్గతం చేయాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. అవినీతి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జరిగిన ప్రతీ టెండర్‌ను సమీక్షించి, ఈ చీకటి టెండర్లను రద్దు చేయాలని కేంద్రాన్ని కోరారు. వెంటనే టెండర్ల తాలూకా ప్రతీ సమాచారాన్ని ప్రజల ముందు పారదర్శకంగా ఉంచాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. అర్హతలు లేకున్నా అమృత్ టెండర్లు దక్కించుకున్న కంపెనీలపైనా ఎంక్వయిరీ వేయాలన్నారు కేటీఆర్. ఆరు నెలలుగా ప్రతిపక్ష పార్టీలు డిమాండ్ చేసినా, స్పష్టత ఇవ్వలేదని తెలంగాణ ప్రభుత్వ తీరుపై కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంలో కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ స్పందించకుంటే కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతిలో కేంద్రానికి కూడా భాగస్వామ్యం ఉందని ప్రజలు నమ్మాల్సి వస్తుందన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి దేశభక్తి లేదట

## - మోదీ ఆరోపణ

దేశంలో అత్యంత అవినీతికరమైన కుటుంబం ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ రాజకుటుంబమే అని ప్రధాని తీవ్రంగా మండిపడ్డారు.అర్బన్ నక్సల్స్, తుక్డే తుక్డే గ్యాంగ్ కాంగ్రెస్‌ను నడిపిస్తోందని దుయ్యబట్టారు. ఇప్పుడున్నది గతంలోని కాంగ్రెస్ కాదని, ఆ పార్టీలో దేశభక్తి, స్ఫూర్తి పూర్తిగా తుడిచిపెట్టుకుపోయాయని అన్నారు. గణపతి ఉత్సవాలను కూడా ఆ పార్టీ వ్యతిరేకిస్తోందని మోదీ పునరుద్ఘాటించారు. నేటి కాంగ్రెస్ గణపతి పూజను కూడా అసహ్యించుకుంటోంది. స్వాతంత్ర్య పోరాట సమయంలో లోకమాన్య బాల గంగాధర్ తిలక్ నాయకత్వంలో దేశ ఐక్యతను పెంచడానికి గణపతి ఉత్సవాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో అన్ని ప్రాంతాల, వర్గాల ప్రజలు కలిసి పాల్గొంటారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం వినాయకుడి విగ్రహాన్ని పోలీసు జీపులో ఎక్కించి, అవమానించిన ఘటన మీ అందరికీ తెలుసు. ప్రజలు పూజించిన దేవుని విగ్రహాన్ని పోలీసు వ్యాన్‌లో బంధించారు. ఈ విషయంపై కాంగ్రెస్ మిత్రపక్షాలు కూడా మౌనంగా ఉండడం నాకు ఆశ్చర్యం కలిగిస్తోంది. కాబట్టి మనమంతా ఏకమై కాంగ్రెస్ చేస్తున్న పాపాలకు తగిన బుద్ధి చెప్పాలని మోదీ అన్నారు. నేటి కాంగ్రెస్‌లో దేశభక్తి స్ఫూర్తి చచ్చిపోయి, ద్వేషం అనే దెయ్యం ప్రవేశించిందని మోదీ దుయ్యబట్టారు. కర్ణాటక, తెలంగాణలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను కష్టాల్లోకి నెట్టేస్తోందని అన్నారు. విదేశాలకు వెళ్లి దేశానికి వ్యతిరేకంగా మాట్లాడుతూ భరతమాతను, దేశ సంస్కృతిని అవమానిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.



# 'హైడ్రా'కు ఇక విస్తృతాధికారాలు

## 169 మంది అధికారులు, 964 మంది సిబ్బంది



హైదరాబాద్, (ప్రజా మంటలు): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన తెలంగాణ మంత్రివర్గ సమావేశం జరిగింది. భేటీ అనంతరం కేబినెట్ నిర్ణయాలను మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్ కుమార్‌రెడ్డి మీడియాకు వెల్లడించారు.హైడ్రాకు పూర్తి స్వేచ్ఛ ఉండేలా నిబంధనలు సడలించాం. హైడ్రాకు అవసరమైన సిబ్బందిని వివిధ విభాగాల నుంచి డిప్యుటేషన్‌పై రప్పిస్తున్నాం. 169 మంది అధికారులు, 964 మంది ఔట్‌సోర్సింగ్ సిబ్బంది కేటాయింపు ఓఆర్ఆర్ లోపల 27 అర్బన్, లోకల్ బాడీలు ఉన్నాయి. 51 గ్రామ పంచాయతీలను కోర్ అర్బన్‌లో విలీనం.ఆర్ఆర్ఆర్ దక్షిణభాగం అలైన్‌మెంట్ ఖరారుకు కమిటీ ఏర్పాటు. ఆర్అండ్‌బీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆధ్వరయంలో 12 మందితో కమిటీ. కమిటీ కన్వీనర్‌గా ఆర్అండ్‌బీ ప్రిన్సిపల్ సెక్రటరీ.పోలీసు ఆరోగ్య భద్రత స్కీమ్ ఎస్‌పీఎల్‌కు కూడా వర్తింపు. మనోహరాబాద్‌లో 72 ఎకరాల్లో లాజిస్టిక్ పార్క్ ఏర్పాటుకు ఆమోదం. 8 వైద్య కళాశాలల్లో బోధన, బోధనేతర సిబ్బంది నియామకం. 3వేలకు పైగా పోస్టులకు త్వరలోనే నోటిఫికేషన్.ఖమ్మం జిల్లాలో 58 ఎకరాల్లో పారిశ్రామిక పార్కు ఏర్పాటుకు ఆమోదం.ఏటూరునాగారం ఫైర్ స్టేషన్‌కు 34 మంది సిబ్బంది మంజూరు. కోస్గి ఇంజినీరింగ్ కళాశాల, హకీంపేటలో జూనియర్ కళాశాల మంజూరు.

**హైడ్రా బుల్‌డోజర్లకు పెరిగిన స్పీడ్**

నగరంలో హైడ్రా కూల్చివేతలు కొనసాగుతున్నాయి. సికింద్రాబాద్ కంటోన్మెంట్‌లో అక్రమంగా నిర్మించిన వాణిజ్య భవనాలను కంటోన్మెంట్ అధికారులు శుక్రవారం కూల్చివేశారు. రక్షణ శాఖ భూముల్లో నిర్మించినందునే వీటిని కూల్చివేస్తున్నట్లు అధికారులు తెలిపారు. కంటోన్మెంట్ పరిధిలోని సుచిత్ర మార్గంలో నాలా ఫుట్‌పాత్‌ను ఆక్రమిస్తూ కొందరు దుకాణాలు నిర్మించారు. ఈ నిర్మాణాల వల్ల ట్రాఫిక్‌కు ఇబ్బందవుతోందని పోలీసులు ఎన్నిసార్లు చెప్పినా అధికారులు పట్టించు కోలేదు. దీంతో బుల్డోజర్లతో రంగంలోకి దిగిన అధికారులు దుకాణాలను నేలమట్టం చేశారు. కాగా, హైదరాబాద్ నగరంలో నాలాలు, చెరువులను ఎంతటివారు ఆక్రమించినా వదిలేది లేదని ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేసిన విషయం తెలిసిందే. ఇప్పటికే హైదరాబాద్‌లోని పలు అక్రమ కట్టడాలను హైడ్రా కూల్చివేసిన విషయం తెలిసిందే. ఇదే బాటలో కంటోన్మెంట్ కూడా అక్రమ కొట్టడాలపై చర్యలు ప్రారంభించడం గమనార్హం. ఇదిలావుంటే హుస్సేన్ సాగర్‌ను కబ్జా చేసి శాశ్వత నిర్మాణాలు చేశారని, జలవిహార్ వ్యర్థాలు అన్ని హుస్సేన్ సాగర్‌లోకే అంటూ వస్తున్న ఆరోపణలపై జలవిహార్ డైరెక్టర్ విజయ్ ఆదిత్య రాజు స్పందించారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. జలవిహార్ పై వస్తున్న ఆరోపణల్లో నిజం లేదని అన్నారు. ప్రభుత్వం ప్రత్యేక జీవో ద్వారా తమకు 12.5 ఎకరాల స్థలానికి కేటాయించిందని.. అందులోనే వాటర్ పార్కును ఏర్పాటు చేశామని వెల్లడించారు. తమకు భూమిని కేటాయించిన తర్వాత కోర్టు కేసుతో ఆలస్యంగా 2007 నుంచి యాక్టివిటీ ప్రారంభించామని తెలిపారు. హెచ్ఎండీఏ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగానే ఇక్కడ కార్యకాలపాలు జరుగుతుందని జలవిహార్ డైరెక్టర్ పేర్కొన్నారు. మా కంపెనీ ప్రతిష్టను దెబ్బ తీసే విధంగా కొంతమంది వ్యక్తులు ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారు.. ఇప్పుడు ఫిర్యాదు చేసిన వాళ్లకు కూడా పూర్తి వివరాలు తెలియకపోయి ఉండవచ్చు.. వారు కూడా వచ్చి ఇక్కడ జరుగుతున్న కార్యక్రమాలను పరిశీలన చేసుకోవచ్చు.. హైడ్రా ప్రభుత్వ విభాగం కాబట్టి వారు వచ్చి ఎలాంటి పరిశీలనలు చేసినా మేము పూర్తిగా సహకరిస్తాం.. ఇక్కడ ఉత్పత్తి అయ్యే వ్యర్థాలను హుస్సేన్ సాగర్‌లో కలపడం లేదు. సీవేజ్ ట్రీట్మెంట్ చేసి వాటర్ బోర్డ్ లైన్ లో కలుపుతున్నాం. చెత్తను కూడా సరైన పద్ధతిలో డిస్పోస్ చేస్తూ వాటన్నింటికీ ఫీజులు చెల్లిస్తున్నాం.. ఇక్కడ జరిగిన నిర్మాణాలు కూడా హెచ్ఎండీఏ అనుమతుల మేరకు మాత్రమే చేపట్టాం. ప్రభుత్వానికి ఎలాంటి బకాయిలు లేవు అన్ని సక్రమంగా చెల్లిస్తున్నాం. మొదటి దశలో ఐదేళ్లు ఆలస్యం అయిన అంశం మాత్రమే పెండింగ్లో ఉంది' అంటూ జలవిహార్ డైరెక్టర్ విజయ్ ఆదిత్య రాజు స్పష్టం చేశారు. మరోవైపు హుస్సేన్ సాగర్‌లో నిర్మించిన అక్రమ నిర్మాణాలపై హైడ్రా బుల్డోజర్ ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. ఎఫ్‌టీఎల్‌లో నిర్మించిన థ్రిల్ సిటీ, జలవిహార్ పై హైడ్రాకు ఫిర్యాదులు వెల్లువెత్తాయి. జలవిహార్‌ను కూల్చి వేయాలంటూ హైడ్రాకు సీపీఐ జాతీయ నేత, మాజీ ఎంపీ అజీజ్ పాషా ఫిర్యాదు చేశారు.

హుస్సేన్‌సాగర్‌ను కబ్జా చేసి శాశ్వత నిర్మాణాలు చేపట్టిన జలవిహార్ పై చర్యలు తీసుకోవాలంటు డిమాండ్‌లు భారీగా వినిపిస్తున్నాయి. జలవిహార్ ఆక్రమణకు సంబంధించిన పూర్తి వివరాలను హైడ్రా కమిషనర్‌కు సీపీఐ నేతలు అందజేశారు. హుస్సేన్ సాగర్ ఎఫ్‌టఎల్, బఫర్ జోన్ పరిధిలో 12.5 ఎకరాల్లో జలవిహార్ ఏర్పాటు అయ్యింది. హుస్సేన్ సాగర్ ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధి జలవిహార్ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ ఫోరమ్ ఫర్ బెటర్ హైదరాబాద్ కోర్టును ఆశ్రయించింది. 2007 లో జలవిహార్ ప్రారంభమైంది. జలవిహార్‌కు అప్పటి ప్రభుత్వం 30 ఏళ్ళు లీజ్‌కు అనుమతి ఇచ్చిన విషయం తెలిసిందే. జలవిహార్‌లో వాటర్ పార్క్, ఫంక్షన్ హాల్స్ ఉన్నాయి. సందర్శకుల ద్వారా వచ్చే డబ్బులు, ఫంక్షన్ హాల్స్ ద్వారా కోట్ల రూపాయలను జలవిహార్ అర్జిస్తోంది. జలవిహార్ వ్యర్థాలు అన్ని హుస్సేన్ సాగర్‌లోకే వెళతాయి. ఈ క్రమంలో జలవిహార్‌కు సంబంధించి ఫిర్యాదుల వెల్లువెత్తిన నేపథ్యంగా హైడ్రా తదుపరి టార్గెట్‌గా జలవిహారం నిలిచింది.

# ఓటుకు నోటు కేసులో రేవంత్‌కు భారీ ఊరట

- ఊహాజనిత అంశాలతో పిటిషన్ దాఖలు
- కేసు వివరాలను రేవంత్‌కు రిపోర్ట్ చెయ్యొద్దు - ఏసీబీకి సుప్రీం ఆదేశాలు

న్యూఢిల్లీ,(ప్రజా మంటలు): సంచలనం సృష్టించిన ఓటుకు నోటు కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. అలాగే సిఎం రేవంత్‌కు ఊరట దక్కింది. ఈ కేసుపై సుప్రీంకోర్ట్ శుక్రవారం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసును మధ్యప్రదేశ్‌కు బదిలీ చేయబోమని జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథ్‌ల ధర్మాసనం స్పష్టం చేసింది. విచారణ బదిలీ పిటిషన్‌పై విచారణను అత్యున్నత న్యాయస్థానం ఇవాళ ముగించింది. ఓటుకు నోటు కేసును తెలంగాణా నుంచి మధ్యప్రదేశ్‌కు బదిలీ చెయ్యాలంటూ మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. విచారణను సీఎం ప్రభావితం చేస్తారన్న అపోహ తప్ప ఆధారాలు లేవని సుప్రీంకోర్ట్ వ్యాఖ్యానించింది. స్పష్టమైన ఆధారాలు లేకుండా ఊహాజనితమైన అంశాలతో పిటిషన్ దాఖలు చేశారని కోర్ట్ వ్యాఖ్యానించింది. విచారణ జరుగుతున్న ఈ దశలో జగదీశ్వర్ రెడ్డి పిటిషన్‌ను పరిగణనలోకి తీసుకోచేయలేమని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. ఇక ఈ కేసు విచారణలో జోక్యం చేసుకోవద్దని రేవంత్‌కు సుప్రీంకోర్ట్ ఆదేశాలు జారీ చేసింది. కేసుకు సంబంధించిన వివరాలను రేవంత్ రెడ్డికి రిపోర్ట్ చేయవద్దని ఏసీబీని కూడా కోర్ట్ ఆదేశించింది. సీఎం, హోంమంత్రికి ఏసీబీ డీజీ రిపోర్టు చేయనక్కర్లేదని పేర్కొంది. సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జి పర్యవేక్షణకు కూడా నిరాకరించింది. భవిష్యత్తులో సీఎం రేవంత్ రెడ్డి జోక్యం చేసుకుంటే పిటిషనర్ మళ్లీ సుప్రీంకోర్టును ఆశ్రయించవచ్చని ధర్మాసనం సూచించింది. ట్రయల్ కోర్టు పారదర్శకంగా విచారణ చేపట్టాలని ఆదేశించింది. సుప్రీంకోర్ట్ ఇచ్చిన ఈ ఆదేశాలతో ఓటుకు నోటు కేసులో సీఎం రేవంత్ రెడ్డికి భారీ ఊరట దక్కినట్టయింది. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఇటీవల బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు బెయిల్ వచ్చిన విషయం తెలిసిందే. బెయిల్‌పై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై సుప్రీంకోర్ట్ ఆగ్రహం వ్యక్తం చేయడం, ఆయన క్షమాపణలు చెప్పింది విదితమే. ఆ సందర్భంగా ప్రస్తావిస్తూ సుప్రీకోర్ట్ ఇవాళ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేసింది. తమ తీర్పులపై అభిప్రాయం చెప్పే హక్కు అందరికీ ఉంటుందని సుప్రీంకోర్ట్ పేర్కొంది. అయితే ప్రజా జీవితంలో ఉన్నవారు ఆచితూచి మాట్లాడాలని ఈ సందర్భంగా హితబోధ చేసింది.

## నీటిని భారీగా నిల్వ చేయడం వల్లే కాళేశ్వరంలో సమస్య - రీసెర్చ్ ఇంజినీర్లు

హైదరాబాద్ (ప్రజా మంటలు):
కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన ఆనకట్టల రీసెర్చ్ ఒకవైపు కొనసాగుతుండగానే మరొకవైపు నిర్మాణం కూడా జరిగిందని ఇంజినీరింగ్ రీసెర్చ్ లేబొరేటరీ ఇంజినీర్లు తెలిపారు. శుక్రవారం జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఎదుట తెలంగాణ ఇంజినీరింగ్ రీసెర్చ్ లేబొరేటరీ అధికారులు, ఇంజినీర్లు హాజరయ్యారు. గతంలో దాఖలు చేసిన అఫిడవిట్ల ఆధారంగా వారిని క్రాస్ ఎగ్జామినేషన్ చేశారు. మూడు బ్యారేజీల నిర్మాణానికి ముందు మోడల్ స్టడీస్ చేశారా లేదా అని రీసెర్చ్ ఇంజినీర్లను కమిషన్ ప్రశ్నించింది. నిర్మాణానికి ముందు, మధ్యలో, తర్వాత కూడా మోడల్స్ నిర్వహించినట్లు రీసెర్చ్ ఇంజినీర్లు చెప్పారు. మోడల్ స్టడీస్ పూర్తికాకముందే నిర్మాణం చేపట్టారని, నీటిని భారీగా నిల్వ చేయడం కారణంగానే మేడిగడ్డతో పాటు ఇతర ఆనకట్టల్లో సమస్యలు వచ్చాయని వారు పేర్కొన్నారు. వరద ఎక్కువగా వచ్చినప్పుడు గేట్లను ఎత్తకపోవడం వల్ల సమస్యలు వచ్చాయన్నారు. మోడల్ స్టడీస్ తర్వాత బఫెల్ బ్లాక్‌లో మార్పులు, సవరణలు చేయడానికి ప్రభుత్వానికి నివేదిక ఇచ్చామన్నారు. బ్యారేజీల్లో సమస్యలు, మోడల్ స్టడీస్‌కు సంబంధం లేదని వివరించారు. నిబంధనల ప్రకారమే టీఎస్ ఈఆర్ఎల్ పని చేసిందని కమిషన్ ఎదుట ఇంజినీర్లు పేర్కొన్నారు. లొకేషన్, సీడీఓ అథారిటీ నివేదికల ఆధారంగా రీసెర్చ్ చేశామని, మొత్తం మూడు బ్యారేజీల్లో 2016 నుంచి 2023 వరకు రీసెర్చ్ టీం ఆధ్వర్యంలో మోడల్ స్టడీస్ జరిగినట్లు వివరించారు. కమిషన్ అడిగిన పలు ప్రశ్నలకు తనకు తెలియదని రీసెర్చ్ చీఫ్ ఇంజినీర్ శ్రీదేవి సమాధానాలు ఇచ్చారు. కమిషన్ ఎదుట సమాధానం ఇచ్చే విధానం సరికాదని జస్టిస్ పీసీ ఘోష్ వ్యాఖ్యానించారు. పని చేసిన సమయంలో ఏమి గుర్తుకు ఉందో అదే చెప్పాలన్నారు. చాలా విషయాలు గుర్తుకు లేదు, మర్చిపోయానని శ్రీదేవి తెలిపారు.

### దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిపై హైకోర్టులో విచారణ

హైదరాబాద్ (ప్రజా మంటలు):
దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిపై శుక్రవారం సీజే ధర్మాసనం విచారణ చేపట్టింది. దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్ 160 ఎకరాలుగా పేర్కొనడంపై ప్రియతమ్‌రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.గత రికార్డుల ప్రకారం ఎఫ్‌టీఎల్ పరిధి 65 ఎకరాలుగా ఉందని పిటిషన్‌లో పేర్కొన్నారు. విచారణను సోమవారానికి వాయిదా వేసిన సీజే ధర్మాసనం.. దీనిపై వివరణ ఇవ్వాలని రెవన్యూ, నీటిపారుదలశాఖ, హెచ్ఎండీఏకు నం నోటీసులు జారీ చేసింది.

## లోయలో పడిన బస్సు..

### - ముగ్గురు జవాన్లు మృతి

శ్రీనగర్ (ప్రజా మంటలు):



సరిహద్దు భద్రతా దళం బలగాలు ప్రయాణిస్తున్న ఓ బస్సు లోయలో పడిన ఘటనలో ముగ్గురు జవాన్లు మృతి చెందారు. సుమారు మరో 30 మంది గాయపడగా అందులో ఆరుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. జమ్మూకశ్మీర్‌లోని బుద్గాం జిల్లాలో ఈ ఘటన చోటుచేసుకుంది. భద్రతా విధుల్లో భాగంగా బీఎస్ఎఫ్‌కు చెందిన ఏడు బస్సుల కాన్వాయ్ బయలుదేరింది. ఈ క్రమంలో బ్రెల్ గ్రామం వద్ద ఓ బస్సు అదుపుతప్పి లోయలో పడిపోయింది. సమాచారం అందిన వెంటనే స్థానికులు, సాయుధ బలగాలు అక్కడకు చేరుకొని సహాయ కార్యక్రమాలు చేపట్టాయి. గాయపడిన వారిని స్థానిక ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనలో ముగ్గురు జవాన్లు ప్రాణాలు కోల్పోయినట్లు స్థానిక పోలీసులు వెల్లడించారు. మరోవైపు జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలు మూడు దశల్లో జరుగుతున్నాయి. సెప్టెంబర్ 18న తొలిదశ పోలింగ్ పూర్తికాగా.. రెండో దశ సెప్టెంబర్ 25న జరగనుంది.

## కాళేశ్వరంపై ప్రభుత్వం కట్టుకథలు

### - నిండుకుండలా మల్లన్న సాగర్: హరీశ్



హైదరాబాద్ (ప్రజా మంటలు):
కాళేశ్వరం డిజైనింగ్ సరిగా లేదని, అందుకే మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోయిందని కాంగ్రెస్ నేతలు చేస్తున్న విమర్శలపై బీఆర్ఎస్ పార్టీనేత, మాజీ మంత్రి హరీశ్‌రావు మరోసారి మండిపడ్డారు. నిండుకుండలా ఉన్న మల్లన్న సాగర్‌ను చూస్తుంటే తనకు కడుపు నిండిన అనుభూతి కలుగుతున్నదని ఆయన అన్నారు. మల్లన్న సాగర్ నిండుగా ఒక సముద్రంలా కనబడుతున్నదని ఆనందం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకులు కాళేశ్వరం ప్రాజెక్టుపై అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని హరీశ్‌రావు విమర్శించారు. కాళేశ్వరం కొట్టుకపోయిందని అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. నిజంగా కాళేశ్వరం ప్రాజెక్టు కొట్టుకపోతే మల్లన్న సాగర్‌లోకి 21 టీఎంసీల నీళ్లు ఎట్ల వచ్చినయని ఆయన ప్రశ్నించారు. కాగా మల్లన్నసాగర్ జలాశయాన్ని పార్టీ కార్యకర్తలతో కలసి పరిశీలించారు. అయితే అక్కడికి వెళ్లిన మాజీ మంత్రి హరీశ్‌రావును, ఇతర బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అడుగడుగునా అడ్డుకున్నారు.



## దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిపై హైకోర్టు విచారణ

### - సోమవారానికి వాయిదా

హైదరాబాద్ (ప్రజా మంటలు):
దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిపై శుక్రవారం సీజే ధర్మాసనం విచారణ చేపట్టింది. దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్ 160 ఎకరాలుగా పేర్కొనడంపై ప్రియతమ్‌రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. గత రికార్డుల ప్రకారం ఎఫ్‌టీఎల్ పరిధి 65 ఎకరాలుగా ఉందని పిటిషన్‌లో పేర్కొన్నారు. విచారణను సోమవారానికి వాయిదా వేసిన సీజే ధర్మాసనం.. దీనిపై వివరణ ఇవ్వాలని రెవన్యూ, నీటిపారుదలశాఖ, హెచ్ఎండీఏకు నం నోటీసులు జారీ చేసింది.

## రాగల మూడ్రోజులు తెలంగాణకు వర్షాలు

### హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరిక

హైదరాబాద్ (ప్రజా మంటలు):



తెలంగాణలో రాగల మూడురోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను ఆజరీ చేసింది. శుక్రవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, మలుగు, కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, మన్మకొండ జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. శనివారం ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లిలో వర్షాలు కురుస్తాయని చెప్పింది. జయశంకర్ భూపాలపల్లి, కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఆదివారం పలుచోట్ల ఈదురుగాలులు, మెరుపులు, ఉరుములతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. ఇదిలా ఉండగా.. ఇవాళ కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జయశంకర్, ములుగు, కొత్తగూడెం, వికారాబాద్ సహా పలుచోట్ల మోస్తరు వర్షాలు కురిశాయి.

## లడ్డూలో కల్తీ నెయ్యి వినియోగం ఈ పరిణామం బాధ కలిగిస్తోంది

### మాజీ ప్రధాన అర్చకులు రమణదీక్షితులు

తిరుమల,సెప్టెంబర్20 (ప్రజా మంటలు):
శ్రీవారి లడ్డూలో కొవ్వు నిజమేనని, నెయ్యి కల్తీ జరిగిన మాట వాస్తవమేనని నిర్ధారణ కావడం ప్రకంపనలు రేపుతోంది. భక్తులు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తుతున్నారు. రగడ రాజేస్తున్న ఈ వ్యవహారంపై శ్రీవారి మాజీ ప్రధాన అర్చకులు రమణ దీక్షితులు తొలిసారి స్పందించారు. శ్రీవారి ఆలయంలో జరుగుతున్న పరిణామాలు బాధ కలిగిస్తున్నాయని అన్నారు. గత 3 రోజులుగా జరుగుతున్న పరిణామాలతో భక్తులు తీవ్ర ఆవేదనకు లోనయ్యార పేర్కొన్నారు. అన్నం పెట్టే దేవుడికి రుచిగా, సుచిగా నివేదనలు పెట్టాలి. నైవేద్యంలో కల్తీ జరగడం బాధాకరం. స్వామివారికి సరైన రీతిలో నివేదనలు జరగడం లేదు. ఇవన్నీ చూసే పాపం మనం చేశామా అని బాధ కలుగుతోంది. గతంలో చాలా సార్లు టీటీడీ చైర్మన్, ఈవో దృష్టికి తీసుకెళ్లాను. గత కొద్ది సంవత్సరాలుగా ఒంటరి పోరాటం చేస్తున్నాను. గత 5 సంవత్సరాలు తిరుమలలో మహాపాపం జరిగింది. నెయ్యిలో కొవ్వు పదార్ధాలు కలవడం వల్ల అపచారం జరిగింది. సీఎం చంద్రబాబు ఆదేశాలతో తిరుమలలో ప్రక్షాళన జరుగుతోందని రమణ దీక్షితులు అన్నారు. ప్రస్తుతం శుద్ధమైన ఆవు నెయ్యితో ప్రసాదాలు చెయ్యడం హర్షణీయం. ఆగమంపైన పట్టు ఉన్న వారికి స్వామివారి సేవ చేసే అవకాశాన్ని సీఎం కల్పించాలి. నెయ్యి కల్తీపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి. గత ప్రభుత్వంలో నన్ను హింసలు పెట్టారు. నాపైన పెట్టిన కేసులు ఎత్తి వేయాలి. పోటులో సంప్రోక్షణ చేసి లడ్డూ తయారీని పునః ప్రారంభించాలి. ప్రస్తుత ఆగమ కమిటీని ఉద్యోగులతో భర్తీ చేశారు. వాళ్లు ఎలాంటి నిర్ణయాలు అమలు చేయలేరు. ఆగమ సలహాదారులుగా ఇతర రాష్ట్రాల వారిని నియమించాలి. నన్ను ఆలయానికి దూరంగా పెట్టారని రమణ దీక్షితులు పేర్కొన్నారు. తన పరిధిలో ఎలాంటి అపచారం జరిగినా అధికారులు దృష్టికీ తీసుకెళ్తానని, అర్చకుడిగా, భక్తుడిగా ఇది తన ధర్మమని ఆయన వ్యాఖ్యానించారు. కల్తీ నెయ్యితో చేసిన ప్రసాదాలను స్వామి వారికీ నివేదించడం దురదృష్టకరమని రమణదీక్షితులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అర్చకులపై అధికారులు ఒత్తిడి తెచ్చి స్వామి వారికి కైంకార్యాలు, నివేదనలు సరిగ్గా చేయనివ్వడంలేదని ఆయన మండిపడ్డారు. 'కొవిడ్ సమయం నుంచి స్వామి వారికి నివేదనలను తగ్గించారు. తిరిగి పాత దిట్టాన్ని పునరుద్ధరించలేదు. వందల సంవత్సరాల ఆచారాన్ని మార్చకూడదు. సేంద్రియ బియ్యంతో నివేదనలు సమర్పించడాన్ని శాస్త్రం ఒప్పుకోదు. నాకు అవకాశం ఇస్తే పాడైన అర్చక, అధికార వ్యవస్థల్లో మార్పులు తెస్తాను. సీఎం అవకాశం కల్పిస్తే ఆయనను కలిసి తిరుమలలో జరుగుతున్న అపచారాలను దృష్టికి తీసుకెళ్తాను. అన్నప్రసాదాలు భక్తులకు అందడం లేదు. నా పై బనాయించిన తప్పుడు కేసులు ఎత్తి వేస్తే తిరిగి స్వామివారి సేవ చెయ్యడానికి వస్తానని రమణ దీక్షితులు పేర్కొన్నారు.


## అల్ఫా సంస్థకు ఎందుకు కంట్రాక్ట్ ఇచ్చారు

### అంతర్జాతీయ క్రైసవ మిషనరీల కుట్ర: బిజెపి

అమరావతి,సెప్టెంబర్20(ప్రజా మంటలు):
గత ప్రభుత్వంలో ఆలయాల్లో అపచార కార్యక్రమాలు జరిగాయని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు వ్యాఖ్యలు చేశారు. ఈవో ధర్మారెడ్డి పాలనలోనే కల్తీ నెయ్యి తిరుపతి ప్రసాదం తయారీలో వాడారన్నారు. ఆయన కల్తీ నెయ్యి ట్యాంకర్లను వెనక్కి పంపించానని చెప్పారని.. మరి ఆ సంస్థలను ఎందుకు బ్లాక్ లిస్ట్ లో పెట్టలేదని ప్రశ్నించారు. ప్రసాదం తయారీలో జరుగుతున్న తప్పుడు విధానాల వెనుక అంతర్జాతీయ క్రైస్తవుల హస్తం ఉందన్న అనుమానం కలుగుతోందన్నారు. ఆల్ఫా అనే సంస్థకు ఎందుకు కాంట్రాక్టు ఇచ్చారు... ఎంతకు ఇచ్చారు.. వంటి విషయాలను బయటపెట్టాలని డిమాండ్ చేశారు. జగన్ ఇప్పటి వరకూ ధర్మపత్నితో కలిసి స్వామి వారిని దర్శించుకోలేదన్నారు. హిందువుల మనోభావాలతో ఎవరూ ఆడుకోవద్దని హెచ్చరించారు. ఎన్డీఏ అధికారంలోకి వచ్చిన తర్వాత పారదర్శక పాలన జరుగుతుందన్నారు. జగన్ వ్యవస్థల్ని ఛిన్నాభిన్నం చేశారని మండిపడ్డారు. ఏపీని అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలుపుతామని బీజేపీ నేత నాగోతు రమేష్ స్పష్టం చేశారు.

# తిరుపతి లడ్డూపై ముదురుతున్న వివాదం

తిరుమల శ్రీవారి మహాప్రసాదం లడ్డూలో కల్తీ వ్యవహారం దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టిస్తోన్న వేళ తితిదే ఈవో శ్యామలరావు స్పందించారు. శ్రీవారి లడ్డూ నాణ్యతపై కొంత కాలంగా ఫిర్యాదులు వస్తున్నాయి. నాణ్యతపై పోటు సిబ్బందితో మాట్లాడాను. వారు కూడా అసంతృప్తి వ్యక్తం చేశారు. లడ్డూ నాణ్యతగా ఉండాలంటే.. నెయ్యి నాణ్యంగా ఉండాలని చెప్పారు. నెయ్యి నాసిరకంగా ఉందని గుత్తేదారుకు చెప్పాం. నెయ్యిలో నాణ్యతా లోపాన్ని నేను కూడా గమనించాను. నెయ్యి నాణ్యత నిర్ధారణకు తితిదేకు సొంత ప్రయోగశాల లేదు. నెయ్యి నాణ్యతపై అధికారులు గతంలో పరీక్షలు చేయలేదు. నాణ్యత నిర్ధరణ కోసం బయట ల్యాబ్స్‌పై ఆధారపడాల్సిన పరిస్థితి. రూ.411కే కిలో నెయ్యి సరఫరా చేశారు. నాణ్యమైన నెయ్యిని అంత తక్కువ ధరకు సరఫరా చేయలేరు. మేం హెచ్చరించిన తర్వాత గుత్తేదారులు నాణ్యత పెంచారు అని ఈవో తెలిపారు. నాలుగు ట్యాంకర్లలో నెయ్యిని జులై 6న.. 10 ప్రయోగశాలలకు పంపాం. నెయ్యి నాణ్యత నిర్ధరణ కోసం ఎన్‌డీడీబీ ల్యాబ్‌కు పంపాం. ఎన్‌డీడీబీ చాలా ప్రముఖమైనది గుజరాత్‌లోని ఆనంద్‌లో ఉంది. ల్యాబ్ పరీక్షల్లో నెయ్యి నాణ్యత లేదని, భారీగా కల్తీ జరిగినట్టు నివేదికలు వచ్చాయి. వారంలో ల్యాబ్ నివేదికలు రెండు విభాగాలుగా ఇచ్చారు. నెయ్యి నాణ్యత 100 పాయింట్లకు బదులు 20 పాయింట్లే ఉంది. జంతువుల కొవ్వు నెయ్యిలో కలిసినట్టు ఎన్‌డీడీబీ తేల్చింది. తమిళనాడుకు చెందిన ఏఆర్ ఫుడ్స్ సరఫరా చేసిన నెయ్యిలో కల్తీ జరిగింది. నెయ్యి కల్తీ అయ్యిందని తేలిన వెంటనే చర్యలకు ఉపక్రమించాం. ఎలాంటి చర్యలు తీసుకోవాలనే అంశంపై కమిటీ వేశాం. భవిష్యత్తులో ఇలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకుంటున్నాం. నెయ్యి కల్తీ పరీక్ష కోసం బయటకు పంపడం తితిదే చరిత్రలో ఇదే తొలిసారని ఈవో శ్యామలరావు చెప్పారు.



ఇది క్షమించరాని నేరం..సిబిఐ విచారణ జరగాలి:కేంద్రహోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్

తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు వినియోగం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. ఇది క్షమించరాని నేరమని.. దీనిపై సీబీఐ దర్యాప్తు జరిపించాలన్నారు. ఈ విషయంలో ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని కోరారు. తిరుమల లడ్డూ వ్యవహారంపై దుమారం చెలరేగిన వేళ.. సీఎం చంద్రబాబుకు బండి సంజయ్ లేఖ రాశారు. 'ఈ వ్యవహారం శ్రీవారి భక్త కోటిని, యావత్ ప్రపంచంలోని హిందుల మనోభావాలను తీవ్రంగా కలచివేస్తోంది. తిరుమల పవిత్రతను దెబ్బతీశారని, అన్యమత ప్రచారం జరుగుతోందని గతంలో ఫిర్యాదులు వచ్చినా అప్పటి పాలకులు పట్టించుకోలేదు. ఎర్రచందనం కొల్లగొడుతూ ఏడు కొండలవాడిని రెండు కొండలకే పరిమితం చేశారని చెప్పినా స్పందించలేదు. జంతువుల కొవ్వును లడ్డూ ప్రసాదంలో వినియోగించారని మీరు చేసిన వ్యాఖ్యలతో కల్తీ నిజమేనని యావత్ హిందూ సమాజం భావిస్తోంది. ప్రసాదంలో జంతువుల కొవ్వు వినియోగించడం అత్యంత నీచం. దీన్ని హిందూ ధర్మంపై జరిగిన భారీ కుట్రగానే భావిస్తున్నాం. లడ్డూ ప్రాముఖ్యతను తగ్గించేందుకు తితిదేపై కోట్ల మంది భక్తులకు ఉన్న విశ్వాసాన్ని సడలించేందుకు ఈ కుట్ర చేశారు.. క్షమించరాని నేరానికి ఒడిగట్టారని అన్నారు. అన్య మతస్తులకు తితిదే పగ్గాలు అప్పగించడం, ఉద్యోగాల్లో అవకాశం కల్పించడం వల్లే ఈ దుస్థితి వచ్చింది. ఉన్నత స్థాయి వ్యక్తుల ప్రమేయం లేనిదే ఏళ్ల తరబడి ఈ కల్తీ దందా జరిగే అవకాశం లేదు. సీబీఐతో విచారణ జరిపిస్తేనే సమగ్ర దర్యాప్తు జరిగి వాస్తవాలు నిగ్గు తేలే అవకాశముంది. ఈ విషయంలో అంతిమ నిర్ణయం రాష్ట్ర ప్రభుత్వానిదే. రాజకీయ ప్రయోజనాలను పూర్తిగా పక్కన పెట్టి హిందువుల మనోభావాలను కాపాడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉంది. తక్షణమే సమగ్ర విచారణ జరిపి దోషులపై కఠిన చర్యలు తీసుకోండని చంద్రబాబును బండి సంజయ్ కోరారు.

కల్తీ నెయ్యి అంటూ బాబు కట్టుకథలు:మాజీ సిఎం జగన్ ఆగ్రహం

తిరుమల ప్రసాదంలో వినియోగించే నెయ్యి కల్తీ జరిగిందంటూ వస్తున్న ఆరోపణలపై మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ స్పందించారు. డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగానే తప్పుడు ఆరోపణలు చేస్తున్నారంటూ ఖండించారు. ఒక సీఎం ఇలా అబద్దాలు ప్రచారం చేయడం ఏంటని ప్రశ్నించారు. భక్తుల మనోభావాలతో ఆడుకోవడం ధర్మమేనా? అని నిలదీశారు. శుక్రవారం నాడు మీడియాతో మాట్లాడిన జగన్.. తిరుమల లడ్డూ ప్రసాదానికి వినియోగించే నెయ్యి కల్తీ జరిగినట్లు వంద రోజుల తరువాత ఎందుకు బయటకొచ్చిందని ప్రశ్నించారు. చంద్రబాబు సీఎంగా ఉన్న సమయంలోనే కల్తీ జరిగినట్లు తేలిందన్నారు. దశాబ్దాలుగా లడ్డూ తయారీ విధానంలో ఒకే ప్రక్రియ కొనసాగుతోందన్నారు.100 రోజుల పాలనలో సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయలేకపోయారని.. వారి వైఫల్యాన్ని కప్పిపుచ్చుకోవడానికి కొత్త వివాదాన్ని తెరమీదకు తీసుకువచ్చారని జగన్ ఆరోపించారు. లడ్డూ తయారీకి వాడే నెయ్యి కల్తీ అయ్యిందంటూ చంద్రబాబు చేసిన ఆరోపణలు కట్టుకథ అని అన్నారు. చంద్రబాబు హయాంలోనూ క్వాల్గి÷ అవ్వని నెయ్యిని రిజెక్ట్ చేశారని జగన్ గుర్తు చేశారు. నెయ్యిలో జంతు కొవ్వు కలిపారని చెప్పడం న్యాయమేనా? అని ప్రశ్నించారు. శాంపిల్స్ క్వాలిఫై అని రిపోర్ట్ వచ్చిన తరువాతే నెయ్యి ట్యాంకర్‌ను తిరుమలకు పంపిస్తారని జగన్ వివరించారు. ప్రతి విషయంలోనూ డైవర్షన్ పాలిటిక్సే కనిపిస్తున్నాయని కూటమి ప్రభుత్వం తీరుపై జగన్ విమర్శలు గుప్పించారు. ఆటవిక పాలనపై ఢిల్లీ వెళ్లి ధర్నా చేస్తే మదనపల్లి÷ల్స్ దగ్ధం పేరుతో డైవర్షన్ చేశారని.. స్కాముల్లో తనను అరెస్ట్ చేశారంటూ ఐఏఎస్, ఐపీఎస్‌లను వేధిస్తున్నారని జగన్ ఆరోపించారు. ముంబై నుంచి హీరోయిన్‌ను తీసుకొచ్చి మరో డైవర్షన్‌కు తెర తీశారని జగన్ ఆరోపించారు. భగవంతుడిని కూడా రాజకీయాలకు వాడుకోవడం ఏంటని అన్నారు జగన్. లడ్డూ తయారీ చేసే నెయ్యిలో జంతువుల కొవ్వు అనేది కట్టుకథ అని అన్నారు. ఇంతటి నీచమైన పనిని ఎవరైనా చేస్తారా? అని ప్రశ్నించారు. ఒక ముఖ్యమంత్రి ఇలా పచ్చి అబద్దాలు చెప్పడం ఏంటన్నారు. ప్రతి 6 నెలలకు ఓసారి నెయ్యి సరఫరా కోసం టెండర్లు పిలుస్తారని.. నెయ్యి నాణ్యత నిర్ధారణ పరీక్షను ఎవరూ మార్చలేదన్నారు. దశాబ్దాలుగా జరుగుతున్న పద్ధతుల్లోనే తిరుమలలో లడ్డూ తయారీ జరుగుతోందని జగన్ స్పష్టం చేశారు. ఏళ్లుగా కొనసాగుతున్నట్లుగానే.. ఒకే విధానంలో లడ్డూ తయారీ సామాగ్రి కొనుగోలు పక్రియ జరుగుతుందన్నారు జగన్. నెయ్యి తెచ్చే ప్రతి ట్యాంకర్ గుర్తింపు సర్టిఫికెట్ తీసుకుని రావాల్సి ఉంటుందన్నారు. ప్రతి ట్యాంకు శాంపిళ్లను మూడుసార్లు టెస్ట్ చేస్తారని.. మూడు టెస్టులు పాసైతేనే ఆ సామాగ్రిని టీటీడీ అనుమతిస్తుందని జగన్ చెప్పారు. చంద్రబాబు జరగనిది జరిగినట్లు అబద్దాలు చెబుతున్నారని జగన్ విమర్శించారు. జులై 12న శాంపిల్స్ తీసుకున్నారని.. అప్పుడు ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడే ఉన్నారు కదా? అని జగన్ ప్రశ్నించారు. జులై 17న ఎన్‌డీడీబీ నెయ్యి శాంపిల్స్ పంపించారని..ఎన్‌డీడీబీ ఆ రిపోర్ట్‌ను జులై 23న అందజేసిందన్నారు. మరి జులై 23న రిపోర్ట్ వస్తే ఇప్పుడు చంద్రబాబు మాట్లాడడం ఏంటని జగన్ అన్నారు.

# తెలంగాణ ఉద్యమ ఆది గురువు కొండా లక్ష్మణ్

## సెప్టెంబర్ 21.. బాపూజీ వర్ధంతి



రామ కిష్టయ్య సంగన భట్ల
9440595494

భారత స్వాతంత్ర్య పోరాటంలో , ముల్కీ ఉద్యమంలో , నిరంకుశ నిజాం వ్యతిరేక పోరాటంలో , తెలంగాణ 1969 నాటి తొలి, ఇటీవలి మలి దశ ఉద్యమాలలో కీలక పాత్రలు వహించిన, జీవితాంతం తెలంగాణ సమస్యలపై పోరాటం చేసిన తెలంగాణ పక్షపాతి దివంగత కొండా లక్ష్మణ్ బాపూజీ. ఏక కాలంలో నాలుగు భిన్నమైన, అంతర్గత సంబంధం కలిగి ఉన్న ప్రజాఉద్యమాలతో ఆయన జీవితం ముడివడి ఉన్నదని చెప్పడం సముచితం. అవి వరుసగా నిజాం వ్యతిరేక పోరాటం, వెనుకబడిన కులాల ఉద్యమం, చేనేత సహకారోద్యమం, ప్రత్యేక తెలంగాణోద్యమం. వాస్తవానికి తెలంగాణ ఉద్యమానికి ఆయన ఆది గురువు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ పోషించిన పాత్ర వితం ముడివడి ఉన్నదని చెప్పడం సముచితం. 1969లో తొలి దశ పోరాటంలోనే కీలక పాత్ర పోషించి, మంత్రి పదవిని కూడా తృణ ప్రాయంగా త్యజించిన త్యాగశీలి. తెలంగాణ వాసుల కష్టాలు తీరాలంటే, ప్రత్యేక రాష్ట్ర సాధన తప్ప వేరే మార్గం లేదని భావించి, అందుకు వివిధ మార్గాలలో నిరసన స్వరాలు వినిపించాడు. అలనాటి నిజాం సంస్థానంలో ఆదిలాబాద్ జిల్లా వాంకిడి గ్రామంలో 1915 సెప్టెంబర్ 27న కొండా లక్ష్మణ్ జన్మించాడు. చిన్నతనాన తల్లిని కోల్పోగా, ప్రాథమిక విద్య ఆసిఫాబాద్ లో, హైదరాబాద్ లో న్యాయ శాస్త్ర విద్య పూర్తి చేసి, 1948లో న్యాయ వాద వృత్తి చేపట్టాడు. ఆనాడు నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమించిన వారి పక్షాన కేసులను వాదించి, గెలిపించే వాడు. 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నాడు. 1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన , దేశంలోని అంతర్భాగమైన నిజాం ఏలుబడిలో ఉన్న తెలంగాణ, నిజాం నిత్య అకృత్యాలకు లోనైన దుస్థితిలో తెలంగాణ విమోచనోద్యమంలో క్రియా శీలక పాత్ర పోషించాడు. 1947 డిసెంబర్ 4న నిజాం ప్రభువు పై బాంబులు విసిరిన నారాయణరావు పవార్ బృందంలో కొండా లక్ష్మణ్ కూడా నిందితుడే. కొంతకాలం అజ్ఞాతుడుగా ఉన్నాడు. నిజాం నిరంకుశ పాలన పై నిప్పుల వర్షం కురిపిస్తూ, ఆయన పాలన అంతానికి,

తిరుగుబాటు బావుటా ఎగురవేసి, తొలుదొలుత వ్యూహ రచన చేసింది బాపూజీయే. 1952 లో తొలిసారి ఆసిఫాబాద్ శాసనసభ కాంగ్రెస్ అభ్యర్థిగా విజయం సాధించి, శాసనసభలో అడుగు పెట్టాడు. 1957లో చిన్న కొండూరు నుండి గెలుపొంది శాసనసన డిప్యూటీ స్పీకర్ గా బాధ్యతలు స్వీకరించాడు. 1962లో స్వల్ప తేడాతో ఓటమి పాలైనా, ప్రత్యర్థి అక్రమాలతో గెలిచారని కేసు పెట్టి, విజయం సాధించాడు. 1967లో భువనగిరి నుండి గెలిచాడు.1957-60 వరకు ఉమ్మడి రాష్ట్రం డిప్యూటీ స్పీకర్గా, అనంతరం దామోదరం సంజీవయ్య క్యాబినేట్లో ఎక్సైజ్, చేనేత, చిన్నతరహా పరిశ్రమల శాఖ మంత్రిగా, బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గంలో కార్మిక, సమాచార శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు.తర్వాత సీఎం పదవికోసం పీవీ నరసింహారావుతో పోటీ పడ్డాడు. సీఎం పదవి దక్కనందుకు గవర్నర్గా నియమిస్తామని నాటి ప్రధాని ఇందిరాగాంధీ పిలిచి చెపితే, సున్నితంగా తిరస్కరించాడు. కాసు బ్రహ్మానంద రెడ్డి ముఖ్యమంత్రిత్వ ప్రభుత్వంలో కేబినెట్ మంత్రిగా ఉంటూ, ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ పక్షపాతిగా ఉద్యమ ఉధృతి కోసం రాజీనామా చేశాడు. 1969 మార్చి 27న తన రాజీనామాను ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డికి అందజేసిండు. దాన్ని ఆమోదిస్తున్నట్లు సీఎం ప్రకటించిండు. ఈ రాజీనామా ప్రత్యేక తెలంగాణ ఉద్యమాన్ని ఒక చారిత్రక మలుపు తిప్పిందని చెప్పవచ్చు. 1972లో భువనగిరి నుండి విజయం కైవసం

చేసుకున్నాడు. 1973 లో పాములపర్తి వేంకట నరసింహారావు తదనంతరం ముఖ్యమంత్రి అయ్యే అవకాశం గడప తొక్కిన , ఇందిరా గాంధీ ఒప్పుకున్నా,

నాటి హెూం మంత్రి ఉమా శంకర్ దీక్షిత్ పట్టు వల్ల వెంగళరా వు కు ముఖ్య మంత్రి అయ్యే ఛాన్స్ దొరికింది. 1958లో హుస్సేన్ సాగర్ తీరాన భూమి కొనుక్కుని జలదృశ్యం నిర్మించు కోగా, 2002 లో చంద్రబాబు ప్రభుత్వం దాన్ని నేలమట్టం చేయించగా , కోర్టు కెళ్ళి తనకు అనుకూల తీర్పు పొందాడు. చివరకు 97వ సంవత్సరంలో 2012 సెప్టెంబర్ 21న మరణించగా , జలదృశ్యం లోనే అంత్య క్రియలు జరిగాయి. 1952లో ముల్కీ ఉద్యమంతో తెలంగాణ కోసం పోరాటం ప్రారంభించి, ప్రత్యేక రాష్ట్రం కోసం తొలి రాజీనామా చేసి, 97 ఏళ్ల పండు ముదుసలి వయసులో, ఎముకలు కొరికిన చలిని లెక్క చేయక ఢిల్లీలో దీక్ష చేసి, గాంధీ మార్గంలో శాంతియుత పోరాటాన్ని ఎంచుకుని, బాపూజీ గా పిలువబడే కొండా లక్ష్మణ్, తన ఆస్తులను , జీవితాన్ని ధారబోసి, కొండంత గొప్ప వ్యక్తిత్వం, నిబద్ధత కలిగిన రాజకీయ ఆదర్శ



నేతగా గుర్తింపు నొందాడు. 2000లో మలి దశ ఉద్యమం ప్రారంభించిన కేసీఆర్ను ప్రోత్సహించడమే కాదు సెక్రటేరియట్ ఎదురుగా ఉన్న తన నివాస బంగ్లా జలదృశ్యంను టీఆర్ఎస్ ప్రధాన కార్యాలయానికి ఇచ్చారు. ఇక్కడే తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భవించింది. నాటి నుంచి అశోక్ నగర్లోని అద్దె ఇంటిలోనే కొండా లక్ష్మణ్ బాపూజీ నివసించాడు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చివరి శ్వాస ఉన్నంత వరకు చిత్తశుద్ధితో కృషి చేసి, మూడు తరాల వారధి ఉన్న తెలంగాణ రాష్ట్ర అలు పెరుగని, అవిశ్రాంత పోరాట యోధుడు బాపూజీ తెలంగాణ ప్రజానీకానికి ప్రాతఃస్మరణీయుడు.

## వ్యాసకర్తలకు వినతి

రాజకీయ, ఆర్థిక, సామాజిక అంశాలపై వ్యాసాలు పంపేవారు మీ వ్యాసాలను వీలైనత క్లుప్తంగా, వివరణాత్మకంగా, 350-400 ల పదాలకు పరిమితం అయి ఉండేలా చూడండి. పెద్ద వ్యాసాలను పరిశీలించనడం సాధ్యం కాకపోవచ్చని గ్రహించగలరు. వర్డ్ డాక్యుమెంట్, లేదా ఓపెన్ ఫైల్ లో, ఈ మెయిల్ కు మాత్రమే పంపగలరు.

mantalukathalu@gmail.com -ఎడిటర్

## లుక్కు కల్చర్ వద్దు బుక్ కల్చర్ ముద్దు

చూడటం వద్దు చదవడం ముద్దు
నేటి నెట్టింట చిక్కుకున్న
మనిషి గూగుల్ మోజులో
పుస్తక పఠనానికి దూరమై
నానో డిజిటీకరణకు
దగ్గరయ్యాడుజి

లుక్కు కల్చర్ వద్దు
బుక్కు కల్చర్ ముద్దు
గూగులమ్మ కన్న
పుస్తక పఠనమే మిన్న
విజ్ఞానాన్ని తర తరాలకు
అందించే పుస్తకాన్ని నమ్ము

విజ్ఞానాన వంతుడివి కమ్ము
విజ్ఞాన నిలయాలైన పుస్తకాలు
సమాజ ప్రగతికి రథ చక్రాలు
విశ్వ మానవాళిని
విజ్ఞాన ప్రపంచములో
విహరింప చేసేది పుస్తకమే

విజ్ఞానం వికసించిన మూడో
కన్ను
వివేకం మనిషికున్న దన్ను
పఠనంతో ప్రజ్ఞ సృజన వివేకం
విశ్లేషణ పరిశీలన పరిశోధన
వివరణ ప్రతిపాదన సామర్థ్యాలు
వికసిస్తాయి
పఠనంతో ప్రతిభా వికాసం
పఠనంతో మేధోవికాసం
విజ్ఞానం తరగని కరగని గని


మనిషిని మనిషిగా నిలబెట్టేది
పుస్తకమేజి
పుస్తక పఠనం మహాయజ్ఞమైతె
అజ్ఞాన మనే చీకటిని పారదోలేను
విజ్ఞాన వికాస వెలుగులు విరజిమ్మేను

-నేదునూరి కనకయ్య
అధ్యక్షులు తెలంగాణ ఎడ్యుకేషన్ ఫోరమ్
తెలంగాణ ఎకనామిక్ ఫోరం
తెలంగాణ వికాస వేదిక
కరీంనగర్9440245771

# లడ్డూ కల్తీ..దోషులను ఉరితీయాల్సిందే !



తిరుమల అంటే కలియుగ వైకుంఠం..జీవితంలో ఒక్కసారయినా వెళ్లాలనుకునే వారు కోట్లాదిమంది ఉంటారు. ఇక నెలరోజులకోమారు వెళ్లేవారు కూడా ఉంటారు. ప్రత్యక్షదైవాన్ని చూసి తమ గోడు వెళ్లబోసుకునేవారు కోటానుకోట్ల మంది. తిరుమలలో స్వామి దర్శనం ఒక ఎత్తయితే..స్వామివారి ప్రసాదం మరో ఎత్తు. లడ్డూ ప్రసాదం తింటేనే స్వామి అనుగ్రహం కలిగిందన్న అనుభూతి పొందుతాడు. ఇలా లడ్డూ ఎన్నో ఏళ్లుగా భక్తుల జీవితంలో భాగమయ్యింది. లడ్డూను కించిత్ కూడా కిందపడకుండా తొక్కుళ్లలో పడకుండా పరమపవిత్రంగా చూస్తారు. స్వామి లడ్డూ కోసం నానా తంటాలు పడి సంపాదిస్తారు. మరో లడ్డూ కావాలంటూ కాళ్లావేళ్లా పడతారు. మంచి ఆవునెయ్యితో తయారు చేసినది కావడం వల్ల తిరుమల గిరులు లడ్డూ వాసనలు వెదజల్లుతాయి. తిరుమల వెళ్లి వచ్చిన వారు తమ ఇరుగుపొరుగు, బంధువులకు లడ్డూ అందచేయడం ఆనవాయితీ. అలాంటి లడ్డూ కల్తీ అయ్యిందన్న వార్త ఇప్పుడు భక్తుల గుండెలను దహించి వేస్తోంది. తిరుమల భక్తుల జీవితంలో పెనవేసుకున్న సెంటిమెంట్. దీనిని ఎవరూ కాదనలేరు. జంతువుల కొవ్వుతో చేసిందన్న వార్త రగిలించవేస్తోంది. నాన్ హిందువుల పెత్తనంలో తిరుమల బోర్డు భ్రష్టు పట్టిందనడానికి ఇంతకన్నా నిదర్శనం అక్కర్లేదు. వైవి సుబ్బారెడ్డి కావచ్చు..భూమన కరుణాకర్ రెడ్డి కావచ్చు...ఇద్దరూ హిందూమతావలంబకులు కారు. కానీ ప్రభుత్వం తమదే కావడంతో జగన్ తన తాబేదార్లను టిటిడి ఛైర్మన్లుగా నియమించారు. నిజానికి తిరుమలలో అన్యమతస్థులకు స్థానం లేదు. అయినా జగన్ సాహసం చేసి ఛైర్మన్ పదవిని కట్టబెట్టారు. చంద్రబాబు కావచ్చు..అంతకుముందు ఎన్టీఆర్ కావచ్చు...వారి కాలంలో ఇలా ఎప్పుడూ జరగలేదు. అందుకే కాసులకు కక్కుర్తిపడి అడ్డగోలుగా పేరూఊరులేని కంపెనీలకు నెయ్యి ఆర్డర్ ఇచ్చారు. దీంతో తిరుమల లడ్డూ కల్తీ జరిగిందన్న వార్త కోట్లాదిమంది భక్తుల గుండెలను రగిలించేస్తోంది. అంతేకాడు..శ్రీ వెంకటేశ్వర స్వామి లడ్డూ ప్రసాదం కల్తీ అంశం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. కోట్లాది మంది హిందువుల మనోభావాలతో ముడిపడిన అంశం కావడంతో లడ్డూ ప్రత్యేకతలపై విస్తృత చర్చ జరుగుతోంది. శ్రీవారి లడ్డూ అత్యంత పవిత్రమైనది. లడ్డూకు ఓ ప్రత్యేకత ఉంది. ప్రపంచంలో మరెవరూ అలాంటి లడ్డూను తయారు చేయరు.. చేయలేరు కూడా. అంతటి మహిమ కూడా దీనికి ఉంది. తిరుమల లడ్డూకు 2014లో జీఐ స్టేటస్ వచ్చింది. జియో గ్రాఫికల్ ఐడెంటిఫికేన్ అంటే భౌగోళిక గుర్తింపు ప్రపంచ వాణిజ్య సంస్థ ఇస్తుంది. తమ సభ్యదేశాలు తమ దేశాల్లో ప్రత్యేక గుర్తింపు పొందిన ఆహార ఉత్పత్తులు, చేనేత కళలు, వస్తువులు, వంటలకు భౌగోళిక గుర్తింపు ఇచ్చేందుకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసుకుంది. ఒక ప్రాంతంలో ప్రత్యేక గుర్తింపు సాధించిన వాటికి భౌగోళిక గుర్తింపు జారీ చేస్తారు. జీఐ గుర్తింపు పొందిన వస్తువులు, ఆహార పదార్థాలను ఆయా గుర్తింపు పొందిన సంస్థలు, వ్యక్తులు మాత్రమే వినియోగించాల్సి ఉంటుంది. ఇతరులు వినియోగిస్తే సివిల్, క్రిమినల్ కేసులు పెట్టి చట్టపరమైన చర్యలు తీసుకునే వెసులుబాటు ఉంటుంది. అందుకే తిరుమల లడ్డూను టీటీడీ తప్ప మరెవరూ తయారు చేసే అవకాశం లేదు. తిరుమల లడ్డూనూ తిరులకు వచ్చే ప్రతి భక్తుడు తన బంధు మిత్రుల కోసం.. కార్యాలయాల్లో సహచరుల కోసం తీసుకెళ్తూంటారు. అందుకే ప్రతి భక్తుడు సగటున నాలుగైదు లడ్డూలు తీసుకుంటాడు. ఇలా భక్తులు కొండపైకి యాభై, అరవై వేల మంది వచ్చినా రోజుకు మూడు లక్షల లడ్డూలను పోటులో తయారు చేస్తారు. వాటిని భక్తులకు పంపిణీ చేస్తారు. అందువల్ల పోటులో అత్యంత నిష్టతో తయారీదారులు పని చేస్తూంటారు. తిరుమలలో ఒక్క లడ్డూ టర్నోవరే దాదాపుగా ఐదు వందల కోట్ల వరకూ ఉంటుంది. దర్శనం చేసుకునే ప్రతి ఒక్కరికి ఉచిత లడ్డూ ఇస్తారు. తక్కువ ధరకు ఇస్తారు. అదనంగా కావాలంటే ఒక్కో లడ్డూకు రూ. యాభై చెల్లించాల్సి ఉంటుంది. తిరుపతి లడ్డూ బరువు ఖచ్చితంగా 175 గ్రాములు ఉంటుంది. ఈ లడ్డూ నాణ్యతపై వయసు మళ్లిన వారు చెబుతారు. తిరుపతికి క్రమం తప్పకుండా వెళ్లేవారిలో చాలా మంది పెద్దలు లడ్డూ నాణ్యతపై ఎంతో గొప్పగా చెబుతారు. అయితే రానురాను నాణ్యత తగ్గిపోతుందని అసంతృప్తి వ్యక్తం చేస్తూ వస్తూంటారు. ఇప్పుడు లడ్డూ నెయ్యిని ఏకంగా కల్తీగా తయారు చేస్తున్నారని తేలడంతో.. కోట్లాది మంది భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయి. తిరుమల లడ్డూ తయారీలో జంతువుల కొవ్వును వినియోగించారన్న వార్తలుతెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారాయి. తరవాత ఇప్పుడు దేశమే కాదు ప్రపంచవ్యాప్తంగా ఇది దహించివేస్తోంది. విదేశాల నుంచి దిగుమతి చేసుకున్న బటర్ ఆయిల్తో లడ్డూ ప్రసాదం తయారు చేశారని సంచలన ఆరోపణలు వచ్చాయి. తిరుమలలో మాజీ ఈవో ధర్మారెడ్డి వచ్చాకే నెయ్యి గోల్మాల్ జరిగిందని విమర్శలు వచ్చాయి. బటర్ ఆయిల్లో గేదె, ఆవు, జంతువుల నెయ్యి కలిసి ఉంటుంది. బటర్ ఆయిల్తో తిరుమల లడ్డు ప్రసాదం తయారు చేశారు. ఆవు నెయ్యి కాకపోవడంతో లడ్డు నాణ్యత పూర్తిగా తగ్గిపోయింది. కమీషన్ల కోసం కక్కుర్తిపడి, భక్తుల మనోభావాలను దెబ్బతీశారని విమర్శలు వెల్లువెత్తాయి. మరోవైపు తిరుమల లడ్డూకు నెయ్యి సరఫరా చేసే సరఫరాదారుల్లో ఒకరు కల్తీ నెయ్యిని సరఫరా చేస్తున్నట్టు టీటీడీ ఈ ఏడాది జూలైలో అధికారికంగా వెల్లడించింది. తిరుమల లడ్డూకు ప్రతీ రోజూ 300-500 లీటర్ల నెయ్యిని వినియోగిస్తుంది టీటీడీ. టీటీడీ మార్కెటింగ్ విభాగం ద్వారా నెయ్యిని కొనుగోలు చేస్తోంది. ప్రతి 6 నెలలకొకసారి టెండర్లు పిలిచి ఇ- ప్రోక్యూర్మెంట్ ద్వారా నెయ్యిని సమకూర్చుకుంటుంది. నెయ్యి నాణ్యతను పరీక్షించేందుకు ల్యాబ్ కూడా తిరుమలలోనే ఉంది. అయినా కల్తీ జరిగిందన్న అంశం భక్తులను ఆందోళనకు గురిచేస్తోంది. కమీషన్ల కోసం తక్కువ ధరకు నాసిరకం నెయ్యి కొనుగోలు చేస్తుందంటూ టీటీడీపై ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ అంశంపై నిజంగానే చర్చ జరగాలి. నిజాలు వెలికితీయాలి. ఇది జాతీయ సమస్యగా గుర్తించి దోషులను కఠినంగా శిక్షించాలి. కాదుకాదు..అవసరమైతే ఉరితీయాలి. దేవుడి వద్ద రాజకీయాలు చేసిన దగుల్బాజీలను ఉరితీయాల్సిందే.



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (పి సి సి) అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన బొమ్మ మహేష్ గౌడ్ ని మర్యాద పూర్వకంగా కలిసిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్, జగిత్యాల జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్, జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు డా చంద్రశేఖర్ గౌడ్ లు..

## కథలాపూర్ మండలం తహసిల్దార్ కార్యాలయం ఆకస్మిక తనిఖీ

### జిల్లా కలెక్టర్ బి, సత్య ప్రసాద్

కథలాపూర్ సెప్టెంబర్ 20 (ప్రజా మంటలు)

శుక్రవారం కథలాపూర్ మండలం తహసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ మెట్ పలికి ఆర్డీఓ తో కలిసి ఆకస్మిక తనిఖీ చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మండల తహసిల్దార్ కార్యాలయానికి సంబంధించిన రికార్డ్స్ ఖచ్చితంగా నమోదు చేస్తున్నారా లేదా అని పరిశీలించారు. అనంతరం ధరణి సమస్యలపై వచ్చిన దరఖాస్తులను పరిశీలించారు. ఎమ్మార్వో కార్యాలయానికి వచ్చే అన్ని ఫిర్యాదులను వెంటనే పరిష్కార మార్గం చూపాలని అన్నారు. అధికారులు అందరు సమయపాలన పాటించి సమన్వయంతో విధులు నిర్వహించాలని సూచించారు. కార్యాలయ ఎప్పటికప్పుడు పరిసరాలు శుభ్రంగా ఉండే విధంగా చూడాలని సూచించారు.కలెక్టర్ వెంట మెట్ పల్లి ఆర్డీఓ శ్రీనివాస్ , ఎమ్మార్వో వినోద్, మండల ఎంపీడీవో శంకర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# లడ్డూ తయారీలో కల్తీపై దుమారం

## జగన్ హయాం తీరుపై సర్వత్రా ఆగ్రహం

గుంటూరు,సెప్టెంబర్20 (ప్రజామంటలు):

తిరుమల లడ్డూ ప్రసాదం వ్యవహారం మరింత రాజుకుంటుంది. తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు, చేప నూనె వాడారంటూ ఏపీ ప్రభుత్వం సాక్ష్యాధారాలతో సహా నిరూపించడంతో వైసీపీ అధినేత జగన్, ఆ పార్టీ నేతలపై తీవ్రస్థాయిలో విమర్శలు వస్తున్నాయి. సాధారణ ప్రజలు మొదలుకొట్టి, హిందూ సంఘాల వరకూ గత వైసీపీ ప్రభుత్వంపై మండిపడుతున్నారు. హిందువుల మనోభావాలు దెబ్బతీశారని, ఆలయ పవిత్రతను మంటగలిపారంటూ ఫ్యాన్ పార్టీ నేతలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఘటనపై ఇప్పటికే ప్రముఖ న్యాయవాది వినీత్ జిందాల్.. కేంద్ర హోంశాఖతోపాటు ఏపీ, ఉత్తర్ ప్రదేశ్ డీజీపీలకు ఫిర్యాదు చేశారు. మరోవైపు వైసీపీ హయాంలో టీటీడీ పాలకవర్గంలో పని చేసిన ఆ పార్టీ నేతలపై హిందూ సంఘాలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నాయి. తమ మనోభావాలతో ఆటలాడుకున్నారంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. జగన్ ప్రభుత్వంలో ఈ దారుణాలు జరగడంతో అప్పటి టీటీడీ ఛైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి, ఈవో ధర్మారెడ్డిపై హిందూ సంఘాల ప్రతినిధులు ధ్వజమెత్తుతున్నారు. ఇలాంటి దారుణ చర్యలకు పాల్పడి భక్తులను తీవ్ర ఆవేదనకు గురి చేశారంటూ గుంటూరు అరండల్ పేట పోలీసులకు వారిపై ఫిర్యాదు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యలను పరిగణనలోకి తీసుకుని దారుణానికి పాల్పడిన వారిపై చర్యలు చేపట్టాలి. దీనికి బాధ్యులైన వైవీ సుబ్బారెడ్డి, ధర్మారెడ్డిపై చర్యలు తీసుకోవాలి. మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డికి తెలియకుండా ఇది జరిగి ఉండదు. వేంకటేశ్వరస్వామికి అపరాధం చేసిన నేతలు గతంలో ఏమయ్యారో అందరికీ తెలుసు. తిరుపతి వెళ్లి స్వామివారి ముందు మోకాళ్లపై నిలబడి వైఎస్ జగన్ క్షమించమని వేడుకోవాలని అన్నారు. మరోవైపు మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి ఆత్మరక్షణలో పడ్డారు. వైసీపీ హయాంలో తిరుమల లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిసిందంటూ వచ్చిన వార్త దుమారాన్ని రేపుతోంది. ఈ విషయాన్ని ప్రతీ ఒక్కరూ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. రాజకీయ నేతలు, హిందువులు, స్వామి వారి భక్తులందరూ నాటి జగన్ ప్రభుత్వ వైఖరి పట్ల తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా ఈ విషయానికి సంబంధించి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌పై కేంద్ర హోంశాఖకు ఫిర్యాదు వెళ్లింది. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హిందువుల ఆత్మను హత్య చేశారని మండిపడ్డారు. హిందువుల నమ్మకాలను, విశ్వాసాలను, ఆలయం పవిత్రతను ఘోరంగా దెబ్బతీశారన్నారు. ఉద్దేశపూర్వకంగా, కావాలనే ఇలాంటి చర్యలకు జగన్ మోహన్ రెడ్డి పాల్పడ్డారని ఆరోపిస్తున్నారు. జగన్ మోహన్ రెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని కోరారు. ఈ మేరకు కేంద్ర హోం శాఖకు వినీత్ జిందాల్ ఫిర్యాదు చేశారు. పవిత్రమైన శ్రీవారి ప్రసాదం తయారీలో జంతువుల కొవ్వు వినియోగంపై ఆయన స్పందించారు. కేంద్ర హోం శాఖతో పాటు ఏపీ, ఉత్తరప్రదేశ్ డీజీపీలకు ఈ వ్యవహారంపై న్యాయవాది ఫిర్యాదు చేశారు. జగన్ మోహన్ రెడ్డితో పాటు అప్పటి టీటీడీ పాలక వర్గం, జంతువుల కొవ్వు నెయ్యిని సరఫరా చేసి నకాంట్రాక్టర్‌పై కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి

## తక్షణ నివేదికకు ఆదేశించిన సిఎం చంద్రబాబు

అమరావతి,సెప్టెంబర్20 (ప్రజామంటలు):



తిరుమల కల్తీ లడ్డూ వివాదం రాష్ట్ర వ్యాప్తంగా పెను దుమారాన్ని రేపుతోంది. తిరుమల కల్తీ లడ్డూపై ప్రతిఒక్కరు తీవ్రంగా ఖండిస్తున్నారు. శ్రీవారి లడ్డూ తయారీలో అపవిత్ర పదార్థాలు వినియోగించిన అంశంపై రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా ఉంది. అత్యంత పవిత్రమైన తిరుమలలో జరిగిన ఈ అపచారంపై ప్రపంచ వ్యాప్తంగా వెల్లువెత్తుతున్న ఆందోళనలు, భక్తుల ఆవేదనను ప్రభుత్వం పరిగణలోకి తీసుకుంది. గత ప్రభుత్వ హయాంలో తిరుమల లడ్డూ తయారీలో నాణ్యతా లోపాలు, అపవిత్ర పదార్థాల వాడకంపై సీఎం చంద్రబాబు సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్, మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, నిమ్మల రామానాయుడు, అనగాని సత్యప్రసాద్, కొల్లు రవీంద్ర, కొలుసు పార్థ సారథితో పాటు ఉన్నతాధికారులతో తిరుమల అంశంపై సీఎం సమీక్షించారు. లడ్డూ తయారీలో గత ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పిదాలపై వెంటనే సమగ్ర నివేదిక ఇవ్వాలని తితిదే ఈవోను ముఖ్యమంత్రి ఆదేశించారు. తిరుమల పవిత్రత కాపాడే విషయంలో ఆగమ, వైదిక, ధార్మిక పరిషత్‌లతో చర్చించి చర్యలు తీసుకుంటామని సీఎం ప్రకటించారు. భక్తుల విశ్వాసాలు, ఆలయ సాంప్రదాయాలను కాపాడతామని సీఎం చంద్రబాబు అన్నారు. ఇదిలావుంటే తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వినియోగంపై కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా ఆరా తీశారు. ఏపీ సీఎం చంద్రబాబుతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. దీనికి సంబంధించిన నివేదిక ఇవ్వాలని కోరారు.

# హైకోర్టుకు చేరిన లడ్డూ ప్రసాదం వివాదం

## జగన్‌పై దుష్ప్రచారం అంటూ పొన్నవోలు పటిషన్

## కేంద్రహోంశాఖకు ఫిర్యాదు చేసిన న్యాయవాది వినీత్ జిందాల్

అమరావతి,సెప్టెంబర్20 (ప్రజామంటలు):



తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం వివాదం హైకోర్టుకు చేరింది. శ్రీవారి లడ్డూ వ్యవహారంలో వైసీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పై దుష్ప్రచారం జరుగుతోందంటూ హైకోర్టును ఏపీ మాజీ అదనపు అడ్వొకేట్ జనరల్ పొన్నవోలు సుధాకర్ రెడ్డి ఆశ్రయించారు. ప్రసాదం తయారీకి జంతువుల కొవ్వు, చేప నూనె వాడారంటూ వైఎస్ జగన్‌పై జరుగుతున్న విష ప్రచారాన్ని ఆపేలా ఆదేశించాలని ఆయన హైకోర్టును కోరారు. దీనిపై వెంటనే కమిటీ వేసి విచారించాలని ఆయన ధర్మాసనాన్ని కోరారు. అయితే స్పందించిన హైకోర్టు ఇప్పుడు అత్యవసరంగా విచారణ చేయాల్సిన అవసరం లేదని, వచ్చే బుధవారం విచారణ చేపడతామని తెలిపింది. మరోవైపు వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై కేంద్ర హోంశాఖకు ప్రముఖ న్యాయవాది వినీత్ జిందాల్ ఫిర్యాదు చేశారు. తిరుమల లడ్డూ తయారీలో జంతువుల కొవ్వు, చేప నూనె వాడి జగన్ హిందువుల మనోభావాలు దెబ్బతీశారని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. వైసీపీ అధినేత తన చర్యలతో హిందువుల ఆత్మను హత్య చేశారని, వారి నమ్మకాలు, విశ్వాసాలను, తిరుమల ఆలయం పవిత్రతను ఘోరంగా మంటగలిపారని అన్నారు. ఈ మేరకు కేంద్ర హోంశాఖతోపాటు ఏపీ, ఉత్తర్ ప్రదేశ్ డీజీపీలకు వినీత్ జిందాల్ ఫిర్యాదు చేశారు. వైసీపీ అధినేత జగన్‌తోపాటు అప్పటి టీటీడీ పాలకవర్గం, జంతువుల కొవ్వు నెయ్యిని సరఫరా చేసిన కాంట్రాక్టర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఉద్దేశపూర్వకంగానే ఇలాంటి చర్యలకు జగన్ పాల్పడ్డారని, విచారణ చేసి అతనిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఫ్యాన్ పార్టీ అధినేతతోపాటు ఇందుకు బాధ్యులైన ప్రతి ఒక్కరిపై భారత న్యాయ సంహితలోని 152, 192, 196, 298, 353 సెక్షన్ల కింద వెంటనే కేసు నమోదు చేయాలని కోరారు. జాతీయ ఆహార భద్రతా చట్టం కింద కూడా జగన్ మోహన్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని న్యాయవాది వినీత్ జిందాల్ విజ్ఞప్తి చేశారు.





# కోరుట్లలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటయపూర్వా పరాలు సదస్సు

కోరుట్ల సెప్టెంబర్ 20 (ప్రజామంటలు):

భారత కమ్యూనిస్టు పార్టీ జగిత్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట పూర్వాపరాలు పై సదస్సు నిర్వహించడం జరిగింది భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి హాజరవడం జరిగింది.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం దున్నే వాడికి భూమి అనే నినాదంతో తెలంగాణ ప్రజలు సంవత్సరం కాలం పాటు కొనసాగించిన పోరాటమని బీజేపీ పార్టీ ప్రచారం చేస్తున్నట్లు ముస్లిం రాజు అయిన నిజాం కు హిందూ ప్రజలైన తెలంగాణ రైతన్న మధ్య జరిగిన పోరాటం కాదని ఉద్దేశపూర్వకంగానే బిజెపి తప్పుడు ప్రచారాలు చేస్తుందని అందుకే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను పాఠ్యపుస్తకాలలో పొందుపరిచే వాస్తవాలను పిల్లలకు అలాగే పెద్దలకు తెలిసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా కార్యక్రమం నిర్వహించాలని, లేనిపక్షంలో బిజెపి చేస్తున్న తప్పుడు విశ్వప్రచారం కు కాంగ్రెస్ మద్దతు ఉందని అనుకోవలసి ఉంటుందని ఈ సందర్భంగా వారు అన్నారు.

# సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

## 15వ వార్డ్ కౌన్సిలర్ ఆడెపు కమల మధు

కోరుట్ల సెప్టెంబర్ 20 (ప్రజామంటలు):



ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని జగిత్యాల జిల్లా కోరుట్ల మున్సిపల్ 15వ వార్డు కౌన్సిలర్ ఆడేపు కమల మధు అన్నారు. శుక్రవారం వార్డులో మహాలక్ష్మి (సిలిండర్ల సబ్సిడీ) కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా మహాలక్ష్మి కార్డులను అర్హులైన మహిళలందరికీ మంజూరు చేశారని తెలిపారు. కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు కృషితో నియోజకవర్గంతో పాటు కోరుట్ల మున్సిపాలిటీకి అత్యధిక మహాలక్ష్మి కార్డులు మంజూరు అయ్యాయని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ముందున్నారని అన్నారు. మహిళల అభ్యున్నతి కోసం ప్రవేశపెట్టిన సంక్షేమాన్ని అందిస్తూ వారి అభ్యున్నతికి కృషి చేస్తున్నారని తెలిపారు. గత పాలకులు అభివృద్ధిని మరిచి కమిషన్ల కోసం కక్కుర్తి పడ్డారని ఆరోపించారు. మహాలక్ష్మి కార్డులు అందని వారు మరోసారి సరైన పత్రాలను జత చేసి మున్సిపల్ కార్యాలయంలో అందజేయాలని కోరారు. అర్హులందరికీ మహాలక్ష్మి కార్డులను అందించేందుకు కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు సహకారంతో అందరికీ అందే విధంగా కృషి చేస్తానని ఆమె తెలిపారు. ఈ పంపిణీ కార్యక్రమంలో వార్డు అధికారి తోసిఫ్ ఆర్పీ శమిమ్, ఆడెపు మధు, ఎండీ జమీల్, ఎండీ అరిఫ్,మరియు లబ్ధిదారులు కాంగ్రెస్ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



జగిత్యాల మున్సిపల్ పరిధిలో గల డంపు యార్డును ఆకస్మిక తనిఖీ చేసి పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్ అదువాల జ్యోతి లక్ష్మణ్. వీరి వెంట ఉన్న మునిసిపల్ ఇంజనీరింగ్ సిబ్బంది, జవాన్లు

## ఆర్థిక సహాయం అందచేసిన మాజీ ఉపసర్పంచ్ సద్దాం హుస్సేన్

వేలేరు సెప్టెంబర్ 20 (ప్రజామంటలు):



వేలేరు గ్రామానికి చెందిన "మాజీ ఎంపీపీ కీ.శే. దొనికల భద్రయ్య" సతీమణి దోనికల సమ్మక్క (గౌడ) మరణించగా సద్దాంహుస్సేన్ విషయం తెలుసుకొని వారి మృతికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ భౌతికకాయానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించి కులసంఘ పెద్దల సమక్షంలో మృతురాలి కుటుంబ సభ్యులకు దహన సంస్కారాల నిమిత్తం ఆర్థిక సహాయం అందచేయడం జరిగింది. సమ్మక్క కుటుంబానికి అండగా ఉంటామని సద్దాంహుస్సేన్ భరోసా కల్పించడం జరిగింది". ఈ కార్యక్రమంలో వారివెంట వేలేరు మాజీ వార్డ్ మెంబర్ బైరి అనిల్ ఉపాధ్యక్షులు అక్కల ప్రశాంత్ ప్రధాన కార్యదర్శి జెట్టి అరవింద్ మండల యూత్ కాంగెస్ పార్టీ అభ్యర్థి గంగుల రణధీర్ రెడ్డి, సుదర్శన్ సార్, యువజన నాయకులు కూరపాటి శ్రీకాంత్, శివప్రసాద్, శ్రీను, రాజేష్ సలీం, శ్రీకాంత్, రమేష్, రాకేష్, కుల సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఉన్నత పాఠశాల పురానిపేట్ లో కిశోర బాలికలకు పోషక ఆహార అవగాహన కార్యక్రమం

## పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్

జగిత్యాల సెప్టెంబర్ 20 (ప్రజామంటలు):



ప్రభుత్వ ఉన్నత పాఠశాల పురానిపేట్ లో కిశోర బాలికలకు పోషక ఆహార అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్. మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ....కిశోర లేక కౌమార దశలో పెరుగుదల చాలా వేగంగా ఉంటుంది. పెద్దయ్యాక ఉండే బరువులో 50%, ఎత్తులో 20% ఇప్పుడే పెరుగుతారు. జీవితంలోని అన్ని దశల్లో కంటే ఈ దశలో చలాకీగా ఆడుతూ, పాడుతూ, పరుగులు తీస్తూ, గంతులు వేస్తూ చురుకుగా ఉంటారు. కనుక పోషక పదార్థాల అవసరం కూడా పెరుగుతుంది. ఆరోగ్యంగా ఉండడానికి అవసరమయ్యే పోషక పదార్థాలు మనం తినే ఆహారం ద్వారా వస్తాయి. కాబట్టి అన్ని పోషక పదార్థాలు కలిగిన ఆహారం తీసుకోవాలి. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ కవితా రాణి, అంగన్వాడీ టీచర్స్ పాఠశాల ఉపాధ్యాయురాలు విద్యార్థులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను

# ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వద్దు

**ప్రభుత్వమే వెల్ఫేర్ బోర్డు ద్వారా కార్మికులకు నేరుగా అందించాలి**



జనగామ సెప్టెంబర్ 20 (ప్రజామంటలు):
భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డు స్కీములను ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వద్దు అని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన పాషా కు శుక్రవారం మెమోరాండం అందజేశారు. అనంతరం భవనిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వంగూరి రాములు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బోన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు చిట్యాల సోమన్న, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జోగు ప్రకాష్, తాండ్ర ఆనందం, జిల్లా కమిటీ సభ్యులు గంగరబోయిన మల్లేష్ రాజ్, పాము కృష్ణమూర్తి, మేద నరసింహులు, రాములు, యాదగిరి, కృష్ణ, సుధాకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోల్ లో 'నీరు'



వేలేరు సెప్టెంబర్ 20 (ప్రజామంటలు):
వేలేరు మండలంలోని మల్లికుదుర్ల గ్రామశివారులోని పెట్రోల్ బంకులో కల్తీ జరిగిందని వినియోగదారుడు పిట్టల శ్రీనివాస్ ఆవేధన వ్యక్తం చేశారు. శ్రీనివాస్ వివరాల ప్రకారం తనస్వంత గ్రామమైన జనకీపురం నుండి సోడశవల్లి శివారులోని కోళ్ల ఫారంకు వెళ్లే క్రమంలో తన ద్విచక్రవాహనం లో పెట్రోల్ అయిపోగా మల్లికుదుర్ల గ్రామశివారులోని ఓపెట్రోల్ బంక్ లోకి వెళ్లి గురువారం పెట్రోల్ పోయించుకొని కొద్ది దూరం వెల్లగానే ద్విచక్రవాహనం ఆగిపోయిందని ఎంతగా కిక్ కొట్టినా ద్విచక్రవాహనం స్టార్ట్ కాకపోవడంతో ద్విచక్రవాహనంలోంచి పెట్రోల్ బయటకు తీసిచూడగా పెట్రోల్లో నీల్లు ఉండడం గమనించిన శ్రీనివాస్ నదరు పెట్రోల్ పంప్ వారిని వివరణ అడుగగా మావద్ద కల్తీ జరుగలేదని బయట ఏమిచేశారో మాకుతెలియదని తెలుపగా బాదితుడు శ్రీనివాస్ విజిలెన్స్ అధికారులు మండలంలోని పెట్రోల్ బంక్లను తక్షణమే పరిశీలించి నాణ్యమైన పెట్రోల్ అందించి వాహనదారుల వాహనాలను కాపాడాలని కోరారు.

## టీపిసిసి చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కు ఘన స్వాగతం పలికిన రోహిత్ రావు



హుజురాబాద్ సెప్టెంబర్ 20 (ప్రజామంటలు):
టిపీసీసీ చీఫ్ గా ఎన్నికైన అనంతరం మొట్ట మొదటిసారిగా హుజురాబాద్ నియోజకవర్గానికి విచ్చేసిన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కు కాంగ్రెస్ నాయకులు మేనేని రోహిత్ రావు ఘన స్వాగతం పలికి, గజమాలతో సత్కరించారు. అనంతరం వారి ఎన్నిక పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, రానున్న స్థానిక ఎన్నికల్లో బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ జెండా ఎగరావేస్తామని ధీమా వ్యక్తం చేశారు. వీరి వెంట ప్రవాస భారతీయులు మర్రి రాజ్ రెడ్డి, మహేష్ పంజాల, అబ్దుల్ రెహమాన్, నాగప్రసాద్ సిరిపురం, థామస్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ను కలిసిన ఈఓ, ఆలయ అర్చకులు

జనగామ సెప్టెంబర్ 20 (ప్రజామంటలు):
మత్స్యగిరి లక్ష్మీ నరసింహస్వామి ఈఓ ఎస్. మోహన్ బాబు జనగామ జిల్లాలోని పాలకుర్తి నియోజకవర్గ పరిధిలో గల పాలకుర్తి శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహస్వామి దేవాలయానికి ఇంఛార్జి ఈఓగా వచ్చారు. ఈ సందర్భంగా ఈఓ మోహన్ బాబు, ఆలయ అర్చకులు డీవీఆర్ శర్మ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేశారు.



## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ సర్పంచ్



వేలేరు సెప్టెంబర్ 20 (ప్రజామంటలు): వేలేరు మండల కేంద్రం లోని 8వ వార్డుకు చెందిన ధోనీకాల మహేందర్ తల్లి ధోనీకెల సమ్మక్క మరణించగా వేలేరు మండల మాజీ సర్పంచ్ విజయపురి మల్లికార్జున్ విషయం తెలుసుకొని వారి మృతికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ భౌతికకాయాన్ని సందర్శించి నివాళ్లు అర్పించి అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వేలేరు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కత్తి సంపత్, మండల సమనవయ్య కమిటీ సభ్యులు మురావత్ లక్ష్మణ్ నాయక్,మాజీ ఉప సర్పంచ్ బైరి శ్రీనివాస్,కూరపాటి అశోక్, సుదర్శన్, బుచ్చిరెడ్డి, శ్రీను,కనకరాజు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# తెలుగు యూనివర్శిటీకి సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టడం శ్లాఘనీయం

**సీఎం రేవంత్ రెడ్డి, క్యాబినెట్ సహచరులకు కృతజ్ఞతలు తెలిపిన చిన్నారెడ్డి**

**వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గం తొలి ఎమ్మెల్యే ప్రతాప రెడ్డి కావడం గర్వనీయం**

**రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి హర్షం**



హైదరాబాద్ సెప్టెంబర్ 20 (ప్రజామంటలు):
ప్రముఖ సంపాదకులు, రచయిత, కవి, స్వాతంత్ర సమరయోధులు, వనపర్తి నియోజకవర్గం మొదటి శాసన సభ్యులు సురవరం ప్రతాపరెడ్డి పేరును తెలుగు యూనివర్శిటీకి పెడుతూ శుక్రవారం జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకోవడం శ్లాఘనీయం అని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ చిన్నారెడ్డి అన్నారు. స్వాతంత్ర సంగ్రామం సమయంలో గోల్కొండ పత్రిక ద్వారా ఉద్యమ స్ఫూర్తిని, పోరాట జ్వాలలు రగిలించిన గొప్ప వ్యక్తి సురవరం ప్రతాపరెడ్డి అని చిన్నారెడ్డి పేర్కొన్నారు. సాంస్కృతిక, సాహిత్య కార్యక్రమాలతో అనేక పుస్తకాలు రచించిన మహనీయులు సురవరం ప్రతాపరెడ్డి అని, తన రచనల ద్వారా సాహిత్య అకాడమీ పురస్కారం అందుకున్న గొప్ప మేధావి సురవరం ప్రతాపరెడ్డి అని చిన్నారెడ్డి కొనియాడారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన సురవరం ప్రతాపరెడ్డి తన సొంత అసెంబ్లీ నియోజకవర్గం వనపర్తి నుంచి తొలి ఎమ్మెల్యేగా 1952లో ఎన్నికయ్యారని చిన్నారెడ్డి గుర్తు చేశారు. అన్ని రంగాల్లో పేరు ప్రఖ్యాతులు పొందిన సురవరం ప్రతాపరెడ్డి పేరు తెలుగు యూనివర్శిటీకి పెట్టడం శ్లాఘనీయం అని, ఇది చారిత్రాత్మక నిర్ణయం అని చిన్నారెడ్డి వివరించారు. తెలుగు యూనివర్శిటీకి సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రివర్గ సహచరులకు చిన్నారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి



జనగామ సెప్టెంబర్ 20 (ప్రజామంటలు):
రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కుల గణన చేసి బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని బిసి సంక్షేమ సంఘం, యువజన విభాగం జనగామ జిల్లా ఆధ్వర్యంలో నిరసన తెలియజేస్తూ శుక్రవారం జనగామ కలెక్టర్ ఎఓ మెమోరండం ఇచ్చారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య నేతృత్వంలో రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ పిలుపుమేరకు బీసీ సంక్షేమ సంఘం, బీసీ యువజన విభాగం ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కామారెడ్డి జిల్లాలో బీసీ డిక్లరేషన్ శిలా శాసనాలు అనే పేరు ప్రకటించినట్లు, తక్షణమే సమగ్ర కుల గణన చేసి 42 శాతం బీసీ రిజర్వేషన్ స్థానిక సంస్థల కు పెంచుతారని ఆరోజు ఆ సభలో తెలిపారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కుల గణన చేసి బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని ,అదేవిదంగా పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు చిర్రా వీరస్వామి, జనగాం జిల్లా యువజన విభాగం అధ్యక్షులు పండుగా హరీష్, ఉపాధ్యక్షులు నిమ్మల కుమార్, జనగాం జిల్లా బీసీ నాయకులు గుర్రాల సురేష్ ముదిరాజ్, మారబోయిన శ్రీనివాస్ యాదవ్, భాస్కర్, సిహెచ్ నాగేష్, శ్రీకాంత్, సాంబరాజు యాకస్వామి తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ మెట్రో స్టేషన్ వద్ద గుర్తు తెలియని డెడ్ బాడీ



సికింద్రాబాద్ సెప్టెంబర్ 20 (ప్రజామంటలు):
గాంధీ మెట్రో స్టేషన్ వద్ద గుర్తు తెలియని డెడ్ బాడీ లభ్యమయింది. చిలకలగూడ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గాంధీ మెట్రో స్టేషన్ వద్ద పడి ఉన్న 60 ఏళ్ల గుర్తుతెలియని డెడ్ బాడీని సెక్యూరిటీ సిబ్బంది చూసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. అయితే అక్కడికి వెళ్ళిన పోలీసులకు ఎలాంటి వివరాలు లభించకపోవడంతో మృతదేహాన్ని గాంధీ మార్చురికి తరలించి భద్రపరిచారు. మృతుడిని గుర్తుపట్టిన వారు చిలకలగూడ పీఎస్ లో సంప్రదించాలని పోలీసులు కోరారు.



## హన్మంతాపూర్ లో ఉపాధ్యాయులకు

# ఘనంగా వీడ్కోలు

జనగామ సెప్టెంబర్ 20 (ప్రజామంటలు):
ప్రాథమిక పాఠశాల హన్మంతాపూర్ లో ఇటీవల బదిలీ, ప్రమోషన్ పై వెళ్లిన ఉపాధ్యాయులకు ఆత్మీయ వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు దూడల రమేష్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హనుమంతపూర్ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు సామల కమల ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ గొట్టం రాజశ్రీ, కొలిపాక సమ్మయ్య ,కందుల నరహరి గురించి మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులకు బదిలీ సహజమని బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు పాఠశాలకు ఎనలేని సేవలు అందించారని ప్రగతి పథంలో నడిపిస్తూ మంచి ఫలితాలు తీసుకొచ్చారని, వారి సేవలను కొనియాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా పనిచేసి పాఠశాల అభివృద్ధి విద్యార్థుల నమోదు విషయంలో బాధ్యతగా విధులు నిర్వర్తించాలని కొనియాడారు. బదిలీపై వెళ్లిన నూతన పాఠశాలలో కూడా రెట్టింపు ఉత్సాహంతో పని చేయాలని అన్నారు. అనంతరం బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు శాలువలతో సత్కరించి జ్ఞాపికలను అందించారు. బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు విద్యార్థులకు స్టేషనరీ స్వీట్స్ అందించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ వి. శలత ఉపాధ్యాయులు పి. విద్యావతి, పి. లలిత అంగన్వాడీ టీచర్స్ మమత, ధ్యారాణి ఆయాలు అనిత, స్వప్న, ఐలమ్మ విద్యార్థుల తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



## మన ప్రెస్ క్లబ్ అధ్యక్షునికి కళ్యాణ లక్ష్మి చెక్కు అందించిన ఎమ్మెల్యే

కోరుట్ల సెప్టెంబర్ 20 (ప్రజామంటలు):
కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కుమార్ శుక్రవారం కోరుట్ల మున్సిపల్ విలీన గ్రామమైన యకిన్ పూర్ గ్రామంలో మన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఉరుమడ్ల శ్రీనివాస్ ఇంటికెళ్లి కళ్యాణ లక్ష్మి చెక్కును అందజేశారు. అనంతరం మన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఉరుమడ్ల శ్రీనివాస్ ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలియచేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముక్కెర చంద్రశేఖర్, బారాసా సీనియర్ నాయకులు దారిశెట్టి రాజేష్, కాశిరెడ్డి మోహన్ రెడ్డి, అరికంటి సాగర్, పుట్కపు నర్సారెడ్డి, రహీం పాషా, అన్వర్, కల్లూరు మాజీ సర్పంచ్ వన తడుపు అంజయ్య, బొమ్మ రాజేశం, గెల్లె గంగాధర్, నత్తి రాజ్ కుమార్, పాత్రికేయులు కాశిరెడ్డి వెంకట్రెడ్డి, కత్తిరాజు శంకర్, కోడూరి ప్రేమ్, వన తడుపుల సంజీవ్, దయ మదన్, ఎన్నమనేని మదన్ మోహన్, జాగిలం శంకర్, కొక్కుల మురళి తదితరులున్నారు.

## జనగామ కు చెందిన ప్రముఖ వ్యాపారి పబ్బ పుల్లయ్య మృతి, నేత్ర దానం



జనగామ సెప్టెంబర్ 20 (ప్రజామంటలు):
మారు ఆరు దశాబ్దాలుగా ఐరన్ వ్యాపారంలో ప్రముఖంగా రాణించిన పబ్బ పుల్లయ్య ఐరన్ మర్చంట్ ప్రొప్రైటర్ పబ్బ పుల్లయ్య (92) శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందారు. గత కొన్ని నెలలుగా వృద్ధాప్య అస్వస్థతతో ఉన్న పుల్లయ్య శుక్రవారం తుది శ్వాస విడిచారు. ఒకనాటి జనగామ తాలూకా కేంద్రంలోని వ్యాపార కుటుంబాలలో డిగ్రీ పట్టా పొందిన తొలి యువకుడు పబ్బా పుల్లయ్య. ఆయన భార్య మూడు సంవత్సరాల క్రితమే మృతి చెందింది. దివంగత వ్యాపారవేత్త కు ఐదుగురు కుమారులు ఒక కూతురు ఉన్నారు. అందరూ తండ్రి మార్గంలో వాణిజ్య రంగంలో రాణించారు. పెద్ద కుమారుడు చనిపోగా ఆయన కుమారుడు పబ్బ విజయ్, చంద్రశేఖర్, నాగేశ్వర్ రావు జనగామలో ఉండగా సాగర్, శ్రీనివాస్ హైదారాబాద్ లో స్దిరపడ్డారు. జనగామలో జరిగిన సామాజిక, ఆధ్యాత్మిక, సేవా రంగాలకు ఎవరు సారథ్యం వహించినా తన వంతు సహకారాన్ని అందించి ప్రోత్సహించిన దాత మరణానంతరం కూడా తన నేత్రాలను లయన్స్ నేత్ర దానం విభాగం చైర్మన్ గంగిషెట్టి ప్రమోద్ కుమార్ ప్రేరణతో దానం చేసి ఇరువురికి కంటి చూపు కలిగించుటకు దోహదపడ్డ సేవా నిరతుడు పబ్బ పుల్లయ్య మృతి పట్ల పట్టనంలోని వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు వారి గృహం సందర్శించి నివాళులర్పించారు. పితృ వియోగానికి గురైన ఐరన్ అండ్ పెయింట్స్ అసోషియేషన్ నాయకుడు, లయన్స్ క్లబ్స్ జిల్లా అదనపు కార్యదర్శి పబ్బ చంద్రశేఖర్ ఆయన సోదరులకు ఓదార్పు పలుకుతు పుర ప్రముఖులు సంతాపం ప్రకటించారు. ఓదార్పు పలికిన ప్రముఖులలో పూర్వ జిల్లా గవర్నర్లు డా. డి. లవకుమార్ రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ కన్న పరశురాములు, కాసం అంజయ్య, ఉదయమే పరీక్ష చేసి మృతి వార్త ప్రకటించిన కల్నల్ డా. మాచర్ల బిక్షపతి, ఛాంబర్ అద్యక్షుడు పోకల లింగయ్య, పజ్జూరి గోపయ్య, జయహరి, లక్ష్మి నర్సయ్య, వై. సంజీవరెడ్డి, బజాజ్ కుటుంబ సభ్యులు, నాగబండి సుదర్శనం, రవీందర్, అల్లాడి ప్రభాకర్, జైన రమేశ్ ఐత శ్రీనివాస్ తదితరులున్నారు.

# అమెజాన్ ఆన్ లైన్ షాపింగ్ లో ఘరానా మోసం

## టీ షర్ట్స్ బుక్ చేస్తే కాళీ వట్టను పంపిన వైనం

జమ్మికుంట సెప్టెంబర్ 20 (ప్రజామంటలు):





అమెజాన్ ఆన్లైన్ షాపింగ్ లో 548 రూపాయల విలువ చేసే టీ షర్టు బుక్ చేస్తే విచిత్రంగా వట్టకి ప్లాస్టర్ వేసి డెలివరీ చేసిన ఘటన ఇల్లందకుంట మండలం సిరిసేడు గ్రామంలో చోటు చేసుకుంది..బాధితుడు రహామాన్ ఖాన్ తెలిపిన వివరాల ప్రకారం 548 రూపాయల విలువ చేసే టీ షర్ట్ బుక్ చేయగా వాటికి బదులుగా కాలి వట్టకి స్టిక్కర్లు వేసి డెలివరీ చేసినట్లుగా బాధితుడు తెలిపాడు.. తను చేసిన టీషర్టు ఇంత చిన్న పరిమాణం లో రావడం తో కంగుతిని ప్యాక్ ఓపెన్ చేయకుండానే అమెజాన్ అప్ లో ఐటమ్ రిటర్న్ పెట్టగా కొరియర్ బాయ్ రావడంతో అతని ముందే ప్యాకింగ్ ఓపెన్ చేయగా అందులో కేవలం స్టిక్కర్ బొమ్మ వచ్చిందని బాధితుడు ఆగ్రహం వ్యక్తం చేశారు.. ఎంతో నమ్మకంగా ఉన్న అమెజాన్ ఆన్ లైన్ షాపింగ్ లో కూడా ఇలాంటి ఘరానా మోసాలు తలెత్తడంతో విస్మయానికి గురిచేస్తోందని అన్నారు..ఎంతో మంది వినియోగదారులను మోసం చేస్తున్న ఇలాంటి ఆన్ లైన్ షాపింగ్ సంస్థలపై తాను వినియోగదారుల ఫోరంలో కేసు వేయనునట్లు ఈ సందర్భంగా తెలిపారు.



రోడ్డు ప్రమాదంలో మరణించిన జగిత్యాల మున్సిపల్ కార్మికుడు మారంపల్లి పోచయ్య స్వగ్రామం హైదర్ పల్లెలో అతని పార్థివదేహానికి పూలమాలవేసి కుటుంబ సభ్యులను ఓదార్చిన జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్. వీరి వెంట 9 వార్డ్ కౌన్సిలర్ వొద్ది శ్రీలత రామ్మోహన్, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య మున్సిపల్ సిబ్బంది



# బన్సీలాల్ పేటలో అక్రమ నిర్మాణం కూల్చివేత

సికింద్రాబాద్ సెప్టెంబర్ 20 (ప్రజామంటలు):

బన్సీలాల్ పేట మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ ఆవరణలోని అక్రమ నిర్మాణాన్ని శుక్రవారం నార్త్జోన్ జీహెచ్ఎమ్సీ టౌన్ ప్లానింగ్ అధికారులు కూల్చివేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ ఆవరణలో హాల్ కమిటీ సభ్యులు కార్యాలయం పేర దీన్ని ఎలాంటి అనుమతి లేకుండా నిర్మించారని, బీఆర్ఎస్ నాయకులు దీన్ని అక్రమంగా వాడుకుంటున్నారంటూ స్థానిక కాంగ్రెస్ నాయకులు ఇటీవల జీహెచ్ఎమ్సీ అధికారులకు ఫిర్యాదు చేశారు. దాంతో విచారణ జరిపిన అధికారులు దీనిపై చర్యలకు నిర్ణయించారు. డిప్యూటీ కమిషనర్ ఆదేశాల మేరకు సదరు అక్రమ నిర్మాణాన్ని నేల మట్టం చేసినట్లు సిబ్బంది తెలిపారు. టౌన్ ప్లానింగ్ సిబ్బంది జగదీష్, పాండు, వెంకటేశ్, రఘు పాల్గొన్నారు.

## రోడ్డుకు అడ్డంగా వేలాడే చెట్టు కొమ్మలు ప్రమాదాల బారిన జనాలు



సికింద్రాబాద్ సెప్టెంబర్ 20 (ప్రజామంటలు):

బన్సీలాల్ పేట డివిజన్ బోయిగూడ నుంచి మోండా మార్కెట్ కు వెళ్ళే ప్రధాన రహదారిపై ఫ్లోరా హోటల్ వద్ద రోడ్డు పక్కనున్న చెట్టుకు సంబందించిన ఓ కొమ్మ తెగి వేలాడుతూ ప్రమాదకరంగా మారింది. నిత్యం వేలాది మంది రాకపోకలు సాగించే ఈ రహదారిపైన అడ్డంగా వేలాడుతున్న చెట్టు కొమ్మ తగిలి జనాలు గాయాల పాలవుతున్నారు. ముఖ్యంగా బైక్ లపై వచ్చే వారి ముఖాలకు కొమ్మ తగులుతుందని ఆందోళన చెందుతున్నారు. దీనివలన కొమ్మ తగిలి కళ్ళకు గాయాలై, కళ్ళు పోయే ప్రమాదం ఉందంటున్నారు. గత మూడు రోజులుగా సంభందిత అధికారులకు చెబుతున్నా పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు.

## ఎక్స్ ద్వారా పవన్ కళ్యాణ్ కు ఫిర్యాదు చేసిన శ్రీకాంత్

జనగామ సెప్టెంబర్ 20 (ప్రజామంటలు):



తిరుమల లడ్డూ వివాదం ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో పెద్ద దుమారం రేపుతోంది. లడ్డూ తయారీలో స్వచ్ఛమైన నెయ్యికి బదులు, జంతువుల నూనెలను వాడారని వచ్చిన నివేదికలు భక్తుల్లో ఆగ్రహానికి కారణమవుతోంది. పవిత్రమైన తిరుపతి శ్రీవారి లడ్డూను కల్తీ చేయడంతో మహా పాపానికి పాల్పడిన నీచులను శిక్షించాలని, తెలంగాణ రాష్ట్రం లోని జనగామ జిల్లా కేంద్రంలోని గుండ్లగడ్డ కాలనీ కి చెందిన చుంచు శ్రీకాంత్ అనే ఓ భక్తుడు ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు ట్విట్టర్ (ఎక్స్) ద్వారా ఫిర్యాదు చేశాడు. ఆలయాల్లో జరిగే అంశాల పర్యవేక్షణకు జాతీయస్థాయిలో సనాతన ధర్మరక్షణ బోర్డు ఏర్పాటు చేయాల్సిన సమయం వచ్చిందని అభిప్రాయపడ్డారు. సనాతన ధర్మానికి ఏ రూపంలో ముప్పు వచ్చినా హిందువులం అందరం కలిసి నిర్మూలించాలని పిలుపునిచ్చారు. అన్యమతస్తులకు తిరుమల తిరుపతి దేవస్థానంలో ఉద్యోగాలు ఇవ్వకూడదని అన్నారు. అలాగే గాత ప్రభుత్వం టీటీడీ పవిత్రతను తగ్గించేలా వ్యవహరించిందన్నారు. లడ్డు నాణ్యత విషయంలో విచారణ జరిపి తప్పుంటే బాధ్యులపై తక్షణ చర్యలు తీసుకొని చట్టపరంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

# టీయూడబ్ల్యూజె జర్నలిస్ట్ సంఘంలో జగిత్యాలకు చెందిన డిజిటల్ మీడియా సభ్యుడిగా టీ.వి సూర్యం, దాడుల కమిటీ సభ్యుడిగా ఆదిల్ తదితరులకు సన్మానం

జగిత్యాల సెప్టెంబర్ 20 (ప్రజామంటలు):



టీయూడబ్ల్యూజె జర్నలిస్ట్ సంఘంలో జగిత్యాలకు చెందిన డిజిటల్ మీడియా సభ్యుడిగా టీ.వి సూర్యం, దాడుల కమిటీ సభ్యుడిగా ఆదిల్ తదితరులకు 99 టీ.వి. రిపోర్టర్ మోసిక్ నిర్వహణలో రహమాతపుర లోని మోసిక్ స్వగృహంలో వారిని సన్మానించారు. వారితో పాటుగా పట్టణ వైశ్య సంఘం అధ్యక్షుడి గా ఎన్నికయిన ఊటూరి నవీన్ ( నమస్తే తెలంగాణ రిపోర్టర్) ను కూడా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్, పూర్వ జాతీయ కౌన్సిల్ సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్, తోటి పాత్రికేయులు ఎం.డి. జహీర్, ఫజల్ బేగ్, నఫీసియా, మజీద్ అధ్యక్షుడు అబ్దుల్ రజాక్ ఖురేషి, మహమ్మద్ నజీమ్, సులేమాన్, తదితరులు పాల్గొన్నారు.

## రూ. 500 లకే సిలిండర్ ప్రొసీడింగ్ పత్రాల అందజేత

గొల్లపల్లి సెప్టెంబర్ 20 (ప్రజామంటలు):



గొల్లపల్లి మండలం మల్లన్న పేట గ్రామం లోని కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు మహాలక్ష్మి పథకం ద్వారా బీపీఎల్ కుటుంబాలపై ఆర్థిక భారం తగ్గించాలనే ఉద్దేశంతో ఇప్పటికే రూ. 500 లకే సిలిండర్ ప్రజలకు అందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం తాజాగా సంబందించిన ప్రొసీడింగ్ పత్రాలను శుక్రవారము పంచాయతీ ఆవరణలో ఏఎంసీ చైర్మన్ భీమా సంతోష్ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందించారు అనంతరం ఇటీవల ఏఎంసీ చైర్మన్ గా పదవి బాధ్యతలు స్వికరించిన సందర్భంగా బీమా సంతోష్ ను శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ ప్రత్యేక అధికారి సురేష్ రెడ్డి, కార్యదర్శి రమేష్,మాజీ సర్పంచ్ సిద్దెంకి నర్సయ్య, మాజీ ఎంపీటీసీ గోస్కుల రాజన్న, మాజీ ఉపసర్పంచ్ బేరా కిషోర్,సిద్దెంకి మల్లారెడ్డి, లంబ లస్మయ్య, బండి దేవేందర్, కళ్లెం రాజన్న, అంగన్వాడి టీచర్స్, ఆశా వర్కర్స్, విఒఎ తదితరులు పాల్గొన్నారు.



# ఈనెల 22న జనగామలో నటినటుల ఎంపిక

## లోకల్ టాలెంట్ ను వెలికితీయడానికి ప్రయత్నం

జనగామ సెప్టెంబర్ 20 (ప్రజామంటలు):

నటనపై కలిగి ఉన్న ఆసక్తి నటినటులను ఈనెల 22న జనగామలో ఎంపిక చేస్తామని కల్చరల్ క్రియేటివ్ ఛానెల్ జనగామ (సిసిసి జనగామ) ముఖ్య కార్యనిర్వాహకులు జి. కృష్ణ తెలిపారు. శుక్రవారం జనగామలో ఆయన ఈ వివరాలను వెల్లడించారు. సిసిసి జనగామ అధ్వర్యంలో రూపొందించే షాట్ ఫిలింలో నటించడానికి అవకాశం కల్పిస్తామని అన్నారు. నటించాలనే బలమైన కోరిక కలిగి ఉన్నవారికి, యూట్యూబ్ షాట్ ఫిలింలో యాక్ట్ చేయాలనే ఆశతో ఉన్నవారికి అవకాశం ఇస్తామని అన్నారు. కథలు రాసే కవి, కవయిత్రులకు కూడా ఆహ్వానం పలుకుతున్నామని అన్నారు. జనగామ జిల్లాలో ఉన్న నటీనటులు, కవి, కవయితత్రులను ప్రోత్సాహించానికి లోకల్ టాలెంట్ ను వెలికితీయడానికి చేస్తున్న ప్రయత్నమని అన్నారు. ఆదివారం మద్యాహ్నం 2 గంటలకు జనగామ పట్టణంలోని నెహ్రూ పార్క్ వద్దగల బ్రిడ్జ్ కింద ఉన్న సిపిఐ పార్టీ కార్యాలయం ఎంపిక చేస్తామని,మరిన్ని వివరాల కోసం అయిలా సొమనర్సింహచారి o91 98484 80442, లగిశెట్టి ప్రభాకర్ o91 94417 00316, పెట్లోజు సోమేశ్వరాచారి o919948989778 ఈ నంబర్లలో సంప్రదించవచ్చునని జి. కృష్ణ తెలిపారు.

# డీఎంజేఏ జనగామ అధ్యక్షుడిగా ఉప్పలంచి నరేందర్

## ప్రధాన కార్యదర్శిగా పాలమాకుల జితేందర్,కోశాధికారిగా గుడికందుల కృష్ణ

జనగామ సెప్టెంబర్ 20 (ప్రజామంటలు):





డిజిటల్ మీడియా జర్నలిస్టు అసోసియేషన్ (డీఎంజేఏ) జనగామ అధ్యక్షుడిగా సీనియర్ జర్నలిస్ట్ ఉప్పలంచి నరేందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం పట్టణంలో నిర్వహించిన డిజిటల్ మీడియా జర్నలిస్టుల సంఘ సమావేశంలో నరేందర్ తో పాటు 12 మందితో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా పాలమాకుల జితేందర్, ఉపాధ్యక్షులుగా బత్తిని అశోక్, దీకొండ హరీశ్, కోశాధికారిగా గుడికందుల కృష్ణ, సహాయ కార్యదర్శులుగా జేరిపోతుల ఉపేందర్, కార్యవర్గ సభ్యులుగా చిటుకుల అంజయ్య, గుండా రాజు, ప్యాట రాజు, గండి ప్రవీణ్కుమార్, చెల్లోజు నవీన్చారి, ఎక్కలదేవి ఓంకార్, ఎండీ అఫ్రోజ్ ఎన్నికయ్యారు. ఇక అసోసియేషన్కు గౌరవ సలహాదారులుగా సీనియర్ జర్నలిస్టులు మాదంశెట్టి శివకుమార్, కొండా శ్రీనివాస్, శీల కిరణ్కుమార్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు నరేందర్ మాట్లాడుతూ ప్రస్తుతం మీడియా రంగంలో డిజిటల్ మీడియా దూసుకుపోతోందన్నారు. ఏ చిన్న ఘటన జరిగినా.. ఏ సమాచారం అయినా డిజిటల్ మీడియా ద్వారానే ప్రజలకు ముందుగా చేరుతోందన్నారు. ఈ తరుణం ప్రధాన పత్రికలు, ఎలక్ట్రానిక మీడియా సంస్థలు కూడా డిజిటల్ వైపు అడుగులు వేస్తున్నాయన్నారు. రాష్ట్రం దాదాపు అన్ని మీడియా సంస్థలు డిజిటల్ ఫ్లాట్ఫాంలోకి వచ్చాయన్నారు. రాబోయే రోజుల్లో డిజిటల్ మీడియా హవా మరింత పెరుతుందన్నారు. ప్రభుత్వాలు కూడా డిజిటల్ మీడియాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులను గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. ఇక అసోసియేషన్ సభ్యులు తనకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని నరేందర్ పేర్కొన్నారు. తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు డిజిటల్ మీడియా జర్నలిస్టులు బి.విష్ణు, బక్క రవి, బి.సంపత్, ఎం.రవి తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలకు రేషన్ కార్డులు:జువ్వాడి నర్సింగరావు



కోరుట్ల సెప్టెంబర్ 20 (ప్రజామంటలు):
కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నిటిని అమలు చేస్తుందని, కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు. శుక్రవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ%ా%. ఏళ్ల తరబడి రేషన్ కార్డులు ఇస్తామని చెప్పి బిఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజలను మోసం చేసిందని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన మాట మేరకు అక్టోబర్ నెలలో కొత్త రేషన్ కార్డుల జారీకి సన్నాహాలు చేసిందని అన్నారు. కొత్త రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారి అర్హతలను పరిశీలించి పేదలందరికీ న్యాయం చేస్తామన్నారు. కొత్త రేషన్ కార్డుల ద్వారా అందరికీ సన్న బియ్యం అందేలా చూస్తామన్నారు. రానున్న కాలంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిస్థాయిలో రాష్ట్ర అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉంటుందని ఆయన తెలిపారు.



## నకాష్ నవదుర్గ దేవి సేవా సమితి శరన్నవరాత్రి ఉత్సవ కరపత్ర ఆవిష్కరణ

జగిత్యాల సెప్టెంబర్ 20 (ప్రజా మంటలు)
నకాష్ నవదుర్గ సేవాసమితి శరన్నవరాత్రి ఉత్సవాల కరపత్రం శుక్రవారం స్థానిక మడేలేశ్వర స్వామి ఆలయంలో ఆవిష్కరించారు .ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు దేవరాజు, ఆలయ అర్చకులు సిరిసిల్ల పార్థ సారధి శర్మ, నకాష్ సంఘ బాధ్యులు పాల్గొన్నారు.

## గ్రామాలలో 30 సంవత్సరాలు పై బడిన వారికి బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించాలి

**డెంగ్యూ బారిన పడకుండా గ్రామ పంచాయతిలలో ఫాగింగ్, శానిటేషన్ తో పాటు లార్వా పై అవగాహన కల్పించాలి**

**ప్రభుత్వ ఆసుపత్రులలో గర్భిణులు నార్మల్ డెలివరీ అయ్యే విధంగా ప్రోత్సహించాలి:జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**

జగిత్యాల సెప్టెంబర్ 20( ప్రజా మంటలు )
వర్షాకాలం అయినందు వలన సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామ పంచాయతీలలో ఫాగింగ్, శానిటేషన్ తో పాటు విష జ్వరాల గురించి అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో బీపీ, షుగర్, సీజనల్ వ్యాధులైన టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ ప్రసవాల పెంపు, క్యాన్సర్ కు సంబంధించిన అంశాలపై వైద్య అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హైపర్ టెన్షన్ పరంగా మెడికేషన్ ఎం ఇస్తున్నారు, గ్రామాలలో 30 సంవత్సరాలు పై బడిన వారికి ఖచ్చితంగా బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించాలని, గ్రామాలలో ప్రతి గురువారం పి హెచ్ సి సెంటర్లలో ఓపి సేవలు నిర్వహించాలని తల తిప్పడం, కాళ్ళు తిమ్మిర్లు రావడం ఉన్నట్లయితే వారికి ఈ వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలని సూచించారు. ఫీవర్ సర్వే జరుగుతున్న మెడికల్ క్యాంప్ లోనే ఇందుకు సంబంధించిన పరీక్షలు నిర్వహించాలని, సమయం ఆదా అవుతుందని సూచించారు. గ్రామాలలో బీపీ, షుగర్ పరీక్షలు ఏ విధంగా నిర్వహిస్తున్నారని కలెక్టర్ పి హెచ్ సి వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. డయాబెటీస్ కార్సినోమా మొదలగు వ్యాధులు పర్సంటేజ్ ప్రకారం రికార్డ్ చేయవలసిందిగా







ఆదేశించారు. గ్రామ పంచాయతీలలో డెంగ్యూ వ్యాధి కీటకం ప్రబలకుండా ఎంపీడీఓలు, ఎంపీఓలు ఫాగింగ్, శానిటేషన్ నిర్వహిస్తారని, లార్వా ఏ విధంగా వృద్ధి చెందుతుంది, ఎన్ని రోజులు ఉంటుంది అనే దానిపై వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించి ప్రజలను చైతన్యవంతులను చేయాలని తెలిపారు. డెంగ్యూ జ్వరం బారిన పడిన వారి వివరాలను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని, రక్తకణాలు తక్కువ కాకుండా చూస్తూ మెరుగైన వైద్యం అందించాలని కలెక్టర్ అన్నారు. వృద్ధులు కీళ్ల నొప్పులు, మొదలగు వాటితో పిహెచ్.సి సెంటర్లకు వస్తే వారికి ఏ విధమైన ట్రీట్ మెంట్ అందిస్తారని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

# గ్యాస్ సిలిండర్ల సబ్సిడీ పత్రాల పంపిణీ



కోరుట్ల సెప్టెంబర్ 20 (ప్రజామంటలు):
కోరుట్ల పట్టణంలోని 3వ వార్డులో మూడవ వార్డు కౌన్సిలర్ మోర్తాడు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మాల సంగం వద్ద వంటగ్యాస్ గ్యాస్ సిలిండర్ సబ్సిడీ పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం మహిళల కొరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభయస్తం కార్యక్రమం ద్వారా కేవలం 500 రూపాయలకే ఎల్పిజి సిలిండర్లు పంపిణీ చేయాలని లక్ష్యంతో మహాలక్ష్మి పథకాన్ని అమలు చేస్తోంది. ఈ పథకం యొక్క ముఖ్య లక్ష్యం మహిళా సాధికారత ముఖ్యంగా దారిద్రియ రేఖకు దిగువ ఉన్నవారి పై ఆర్థిక భారం తగ్గించడం మరియు వారికి కాలుష్య రైతూ వంట అందించడం జరుగుతుందని, ఈ పథకంలో ఎంపికైన కుటుంబాలకు వినియోగం ఆధారంగా ఎల్పిజీ సిలిండర్లు పరిమితం చేయబడతాయి లబ్ధిదారులు సిలిండర్ అందిన తర్వాత సబ్సిడీ నగదు మీ బ్యాంకు ఖాతాలలో నాలుగు రోజులలో జమ చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో జూపతి నరేందర్ ఆర్పీలు పుష్ప ఇర్షాన మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.





# పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

## మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్

జగిత్యాల సెప్టెంబర్ 20 (ప్రజామంటలు):
తల్లి, బిడ్డలు, కిషోర బాలికలు పోషకాహారం తీసుకోవడం ద్వారానే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని, తద్వారా ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణం అవుతుందని మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి- లక్ష్మణ్ అన్నారు. పోషణ మాసం సందర్భంగా పట్టణంలోని పురానిపేట బాలికల ఉన్నత పాఠశాలలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం కిషోర బాలికలకు పోషకాహారం, వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి- లక్ష్మణ్ మాట్లాడుతూ స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళలు,పిల్లల ఆరోగ్యం పై అవగాహన కల్పించి తద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కోసం నెల రోజులపాటు పోషకాహారం పై అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. అంగన్వాడి కేంద్రాలలో అందించే పోషక ఆహారాన్ని అర్హులైన ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని సూచించారు. అంగన్వాడి టీచర్లు ఇచ్చే ఆరోగ్య సలహాలను పాటించాలన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న జగిత్యాల అర్బన్ సూపర్వైజర్ కవితా రాణి మాట్లాడుతూ కిశోర బాలికలు పరిసరాల పరిశుభ్రత తో పాటు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని సూచించారు. రోజువారి ఆహారంలో సమతుల ఆహారం తీసుకోవాలన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు ఉన్న ఆకుకూరలు, చిరుధాన్యాలు, పండ్లు, పాలు, కోడిగుడ్లు రోజువారి ఆహారంలో ఉండే విధంగా చూసుకోవడం ద్వారా భవిష్యత్తులో రక్తహీనత, ఇతర అనారోగ్య సమస్యలు తలెత్తకుండా ఉంటాయని తెలిపారు. అనంతరం కిశోర బాలికలతో మానవహారం నిర్మించగా మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి పోషకాహారంపై ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజయ్య, అంగన్వాడి టీచర్లు దయావతి, యతీశ్వరి, నీలవేణి, రజిని, భాగ్యలక్ష్మి, శివప్రియ, ఏఎన్ఎం శిరీష, కళావతి, ఆశా కార్యకర్త లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాలలో విద్యార్థినులకు పోషకాహారం ఆరోగ్య పరిరక్షణ గురించి సెమినార్





జగిత్యాల సెప్టెంబర్ 20 (ప్రజామంటలు):
జగిత్యాల జిల్లాలోని "మహిళా అబివృద్ది, శిశు సంక్షేమ శాఖ అధ్వర్యంలో " జగిత్యాలలోని గొల్లపల్లి రోడ్,ప్రభుత్వ సోషల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాలలో పోషణ మాస కార్యక్రమములో భాగంగా విద్యార్థినులకు ఆరోగ్య సిబ్బంది ద్వారా రక్త హీనత పరీక్షలు చేసి రక్తహీనత గురించి అవగహన కల్పించారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా సంక్షేమ అధికారి డాక్టర్ బి . నరేష్ మాట్లాడుతూ.... ముఖ్యంగా రక్త హీనత ను మరియు గర్భిణీలు, బాలింతలలో, కిషోర బాలికలలో రక్త హీనతను నివారించి ,పిల్లల్లో పోషణ స్థాయిని పెంపొందించడానికి ప్రభుత్వము నిర్ధిష్టమైన లక్ష్యాలతో పని చేయడం జరుగుతుందని అన్నారు. మరియు పిల్లల్లో లోప పోషణను,ముఖ్యంగా కిషోర బాలికలలో రక్త హీనతను నివారించడానికి పోషణ మాసం అనే ఈ ప్రత్యేక కార్యక్రమము ద్వారా గ్రామ స్థాయిలో, మండల, జిల్లా స్థాయిలో ప్రత్యేకమైన కార్యక్రామాలు నిర్వహిస్తున్నామని చెప్పారు,మరియు అంగన్ వాడి కేంద్రాల ద్వారా కూడా కిషోర బాలికల పై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ భవిష్యత్తులో ఆరోగ్యకరంగా ఉండాలంటే ఏ విధమైన పోషకాహారం తీసుకోవాలని వారికి అవగాహన కలిపించారు. ఈ సమవేశం తర్వాత అంగన్ వాడి టీచర్లు ఏర్పరిచిన ప్రత్యకమైన పోషక ఆహర ప్రదర్శనను అధికారులతో పాటు విక్షించారు. రక్త హీనత నివారించడానికి తయారు చేసిన కావలిసిన ఆహార పదార్థాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఐ ఎఫ్ ఏ మాత్రలు పిల్లలకు ఇచ్చారు.పరిశుభ్రతలో భాగంగా హ్యాండ్ వాష్ పద్ధతులు తెలిపారు. ఆ తర్వాత పోషణ మాసం ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి డాక్టర్ బి.నరేష్, సిడిపివో మమత , మెడికల్ ఆఫీసర్లు స్వాతి, సౌమ్య , కాలేజీ ప్రిన్సపాల్ శ్రీలత,పోషణ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ మధు కుమార్, ఐసిడియస్ సూపర్ వైజర్లు,పోషణ అభియాన్ సిబ్బంది, మహిళ శక్తి కేంద్ర సిబ్బంది,బాలల పరిరక్షణ అధికారి సిబ్బంది, కళాశాల సిబ్బంది, ఏ యన్ ఎం లు,ఆశలు, హెల్త్ సూపర్ వైజర్,అంగన్ వాడి టీచర్లు, విద్యార్థినిలు, తదితరులు పాల్గొన్నారు. జిల్లా సంక్షేమ అధికారి, మహిళ, పిల్లల, వికలాంగుల మరియు వయోవృద్ధుల శాఖ, జగిత్యాల.

## బ్రహ్మశ్రీ సభాపతి తిగుల్ల విష్ణు శర్మచే ప్రారంభమైన దేవి వైభవం

జగిత్యాల సెప్టెంబర్ 20 (ప్రజామంటలు):
జిల్లా కేంద్రంలోని శిరిడీ సాయిబాబా మందిరంలో, ప్రముఖ పౌరాణిక వేద పండితులు బ్రహ్మ శ్రీ సభాపతి తిగుల్ల విష్ణు శర్మ చే దేవీ వైభవం ప్రవచన కార్య క్రమం శుక్రవారం రోజు ఘనంగా ప్రారంభమైంది. మెల తాళాలతో గ్రంథ రాజాన్ని నిర్వాహకులు తల పై మోస్తూ హారతులతో స్వాగతించి వేదిక వద్దకు తెచ్చారు. ఆలయ అద్యక్షులు డా. సతీష్ కుమార్, సౌజన్యం తో నిర్వహకులు మార లక్ష్మినారాయణ, మార రాజేశం, మార కైలాసం అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేసి అనంతరం దేవీ వైభవం పౌరాణిక పురాణం ప్రారంభించారు. ఈ కార్య క్రమం లో అర్చకులు వేణయ్య, ప్రముఖ ఇంజనీరు భారవి శర్మ, చేళ్ళం స్వరూప, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.









DIGITALLY PRINTED AND PUBLISHED BY CH.V. PRABHAKAR RAO AT 6-3-144, bRAHMAN WADA, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL 2021/81092
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com